



## లోక్‌సభ ఎన్నికల వేళ విధేయులకు పదవులు

ముప్పారాయలకు కార్పొరేషన్ల గిరి

పొంగులేటి అనుచరులకు అవకాశం

ఫలించిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వ్యూహం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 17, మార్చి 2024 16 పేజీలు





## మోగిన ఎన్నికల.. నగారా

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

2024 జాతీయ సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం విడుదల చేసింది. శనివారం నుంచే ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో ప్రభుత్వ పరమైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలు వంటివి నిర్వహించకూడదని జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. సభలు, సమావేశాలు వంటివి నిర్వహించుకోవాల్సి వచ్చినా, తప్పనిసరిగా ఎన్నికల అధి కారి అనుమతి ఉంటేనే నిర్వహించాల్సి ఉంటుంది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18వ తేదీన పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఆ రోజు నుంచి నామినేషన్లు వేయడం ప్రారంభించి ఏప్రిల్ 25వ తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 26న వచ్చిన నామినేషన్లు స్క్రూట్నీ చేస్తారు. ఏప్రిల్ 29వ తేదీన నామినేషన్‌ల ఉప సంహారణ చేసుకోవచ్చు.

2 లో..

మే 13న ఎన్నికలు

జూన్ 4న ఫలితాలు

శంకు స్థాపనలు ప్రారంభోత్స వాలు బంద్

అమలులోకి వచ్చిన ఎన్నికల నియమావళి



2 లో..

## ఖమ్మం వ్యవసాయ "మార్కెట్"కు మహర్దశ

మోడల్ మార్కెట్‌గా మార్చుకుందాం

పొల్యూషన్ లేని మార్కెట్‌గా నిర్ణయం

రాష్ట్రంలోనే ఖమ్మంకు వంద కోట్లు

నిధులు మంజూరుకు ఫైల్ సిద్ధం

అర్ధ్ జీరో బిల్లు వ్యాపారానికి స్వస్తి

రైతును పూజిస్తే దేశం సుభిక్షం

వ్యవసాయ, సహకార మంత్రి తుమ్మల

ఖమ్మం,ప్రభాతవార్త ప్రతినిధి

## టెన్త్ పరీక్షలు వస్తున్నాయ్.. తస్మాత్ జాగ్రత్త..!

రేపటి నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు

5నిమిషాలు ఆలస్యమైనా అనుమతి

పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు

పరీక్షకు హాజరుకానున్న 16,577 మంది విద్యార్థులు

96సెంటర్లు,96 సిట్టింగ్ స్క్వాడ్‌లు

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



డిఈవో ఇ.సోమశేఖరశర్మ



8 లో..

## బీఆర్ఎస్‌లో అంతర్మథనం...!



చర్ల, ప్రభాతవార్త

2వ పేజీలో...

-చర్లలో బీఆర్ఎస్ భేటీ

-పార్టీ ప్రక్షాళనపై సమావేశం

-హాజరుకాని ఎమ్మెల్యే డా.తెల్లం

-ప్రత్యామ్నాయం చర్యలపై పార్టీ దృష్టి

-ఆగష్టు 15న జాతీయ జెండా ఎగురవేసేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

## నిశిరాత్రిలో మట్టి దొంగలు

జోరుగా అక్రమ మట్టి తోలకాలు సాగిస్తున్న దుస్థితి

ఓ రెవెన్యూ అధికారి హస్తం ఉందంటూ ఆరోపణలు

ఏ రోజు డబ్బులు ఆరోజే జేబుల్లోకి రావాల్సిందేనట!

యథేచ్ఛగా అక్రమ వ్యాపారం

చోద్యం చూస్తున్న అధికారులు



చింతకాని, ప్రభాతవార్త

2వ పేజీలో..

# మోగిన ఎన్నికల నగారా...

## (మొదటి పేజీ తరువాయి..)

ఇక తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఇటీవల ఖాళీ అయిన కంటోన్మెంట్ ఆసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక మే 13న ఒకేరోజు ఎన్నికలు జరగనున్నాయి.మిగిలిన రాష్ట్రాల్లో ఇంకా దశలవారీగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండడంతో మే13న ఓట్లు వేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఓటర్లు ఎన్నికల ఫలితాల కోసం సుదీర్ఘంగా జూన్4వ తేది వరకు ఎదురుచూడాల్సి ఉంటుంది.అంటే ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదిన వెలువడనున్నాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో ఇక ప్రధాన రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో ఎన్నికల మూడ్లోకి వచ్చేసాయి.ఇప్పటికే బిఆర్ఎస్ తన ఎంపీ అభ్యర్ధిగా నామా నాగేశ్వరరావును ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ ఈ నెల 18వ తేదిన అభ్యర్ధిని ప్రకటిస్తుందని తెలుస్తోంది. కాగా బిజేపి కూడా కాంగ్రెస్ ప్రకటించనున్న అభ్యర్ధిని పరిగణలోకి తీసుకొని, ధీటైన అభ్యర్ధిని నిలబెట్టేందుకు వ్యూహాత్మకంగా వేచి చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇదిలా ఉంటే వామపక్ష పార్టీలు కూడా తమకు కొన్ని స్థానాలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్న నేపధ్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఒక కీలక ప్రకటన చేశారు.కాంగ్రెస్ ఇచ్చి పుచ్చుకునే ధోరణిని కొనసాగిస్తూ తమ పార్టీకి కొన్ని స్థానాలను కేటాయించాలని సూచించారు.లేని పక్షంలో తమ పార్టీ పక్షాన ఒకటి రెండు స్థానాలకు పోటీ చేసే అవకాశం ఉందని శనివారం ప్రకటించారు.ఒక వేళ సిపిఐ కాంగ్రెస్ అవగాహన కుదరని పక్షంలో పోటి చేయాల్సివస్తే, ఖమ్మం స్థానం నుంచి కూడా అభ్యర్ధిని నిలబెట్టే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు.మొత్తం మీద ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల వ్యూహాలు ఎత్తుగడలు కూడా ఊపందుకున్నాయి.

# నిశిరాత్రిలో మట్టి దొంగలు

చింతకాని, మార్చి 16, ప్రభాతవార్త

**ప్రభుత్వ భూములకు రక్షణ కవచంలా కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే భక్షించే వారితో చేతులు కలిపితే ఇంకేముంది. రాజుల సొమ్ము రాళ్లపాలైనట్టు ప్రభుత్వ భూముల్లో మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా నిశిరాత్రిలో మట్టి దొంగలు జోరుగా అక్రమ తోలకాల వ్యాపారానికి తెరలేపి యమదర్జాగా చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై వార్తా ప్రత్యేక కథనం..**



వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామ శివారులో ఉన్న మినీ స్టేడియం పక్కన ప్రభుత్వ భూమి ఉంది. ఆ భూమిలో మట్టి దొంగలు అర్ధరాత్రి వేళల్లో జోరుగా అక్రమ తోలకాలు యథేచ్చగా సాగిస్తున్నారు. సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు వందల సంఖ్యలో ట్రాక్టర్లు జెసిబిల ద్వారా ఈ ప్రభుత్వ భూముల్లో మట్టి తోలుతున్నగాని అధికారులు తెలిసి కూడా కన్నెత్తి చూడలేని పరిస్థితి దాపురిచిందంటే అక్రమార్కులతో చేతులు కలిపారనేది స్పష్టంగా అర్ధం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు ఈ మధ్యకాలంలో ఆ ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాలని ఈనెల 10వ తేదీన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, కలెక్టర్ విపి.గౌతమ్‌లు స్థలాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. ఇదే అదునుగా భావించిన మట్టి వ్యాపార రాకాసులు ఓ రెవెన్యూ అధికారిని మచ్చిక చేసుకుని అతనికి ఇవ్వవలసిన ముడుపులు ఇచ్చి అక్రమంగా మట్టి తోలకాలు జరుపుతున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లా ఉన్నతాధికారులు స్థలాన్ని పరిశీలించడానికి వచ్చిన సందర్భంలో ఓ మండల రెవెన్యూ అధికారిని ఏంటి సార్..ఈ ప్రభుత్వ స్థలంలో మట్టి తోలకాలు అక్రమంగా జోరుగా సాగుతున్నాయని అడిగితే ఆ రెవెన్యూ అధికారి ఇదంతా మనకుముందే తెలిసిందేగా తోలుకునేది మనవాళ్లేగా అంటూ ముసిముసి నవ్వులతో సమాధానం చెప్పడాన్ని బట్టి చూస్తుంటే ఈ అక్రమ వ్యాపారంలో ఆ రెవెన్యూ అధికారి వాటా ఎంత ఉందో దాన్ని బట్టి చూస్తే తెలుస్తుంది. అంతేకాకుండా యథేచ్చగా మండలంలో చెరువు మట్టి ప్రభుత్వ భూముల్లో మట్టి తోలకాలు నిత్యం జరుగుతున్నా గాని రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో చింతకాని మండలంలో ఇంత అక్రమానికి పాల్పడుతున్న గాని కనీసం జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షణ కూడా కరువు కావడంతో ఇక్కడ అధికారుల బరితెగింపునకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలకు కొమ్ము కాస్తున్న రెవెన్యూ అధికారిపై ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించి అక్రమ మట్టి తోలక రాకాసులపై చర్యలు తీసుకోవాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# బీఆర్ఎస్‌లో అంతర్మథనం...!

చర్ల, ప్రభాతవార్త

బీఆర్ఎస్ జిల్లా అగ్రనేతలు చర్లకు తరలివ చ్చారు. స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వైఖరితో అతలాకుతలం అవుతున్న ఆ పార్టీ నేతలు చర్ల కేంద్రంగా సమావేశం కావడం చర్చనీయాం శమైంది. పార్టీ ప్రక్షాళనపై సుదీర్ఘ సమయం చర్చించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ లబ్ధిపొందేలా తగు వ్యూహరచన చేశారు. స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం ఈ సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. దీనికి అనేక సాకులు చెపుతూ వచ్చిన ఆ పార్టీ నేతలు ప్రత్యామ్నాయం చర్యలపై అడుగులు వేస్తున్నారు. పార్టీ ప్రగతికి పాటుపడే నియోజకవర్గ నేత కోసం సమాలో చనలు చేస్తున్నారు. నియోజకవర్గ ఇంచార్జ్‌గా రావులపల్లి రాంప్రసాద్‌ను నియమించే అవకాశం ఉందని సమాచారం. భద్రాచలంలో కాకుండా చర్లలో బీఆర్ఎస్ సమావేశం పెట్టడం విశేషం. ఈ సమావేశానికి భద్రాచలం నుంచి కొద్దిమంది ఆ పార్టీ నేతలు మాత్రమే హాజరు కావడం గమ నార్హం. పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఆ పార్టీ జిల్లా అగ్రనేతలను ఆందో ళనకు గురి చేస్తుంది. త్వరలో పలువురు కాంగ్రె స్ తీర్థం పుచ్చుకోనున్నారన్న ప్రచారంతో ఆ పార్టీ జిల్లా నేతలు అలెర్ట్ అయ్యారు. వలసలను ఆపేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. చర్లలో జరిగిన సమావేశంలో ఇదే ప్రధాన అంశంగా చర్చ జరిగినట్లు తెలిసింది.

**–ఆగష్టు 15న జాతీయ జెండా ఎగురవేసేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

వచ్చే ఆగష్టు 15న బీఆర్ఎస్ ప్రభుత్వమే జెం డా ఎగురవేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని ఎమ్మెల్సీ తాత మధు జోష్యం చెప్పా రు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భద్రా చలం నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం చర్లలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు సోయం రాజారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే తెలంగాణ ప్రజలను మాయమాటలతో గారడిలో పడేసిందని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అందుకు సంబంధించి విధివిధాలు పథకాల అమలులో ఉన్న లోపాలను ప్రజలకు చెప్పకుండా మభ్యపెడుతుందని అన్నారు. కాంగ్రెస్ పథకాలు 420 పథకాలను అన్నారు. ఎన్నికల సమయంలో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళలకు రూ.2500లు ఇస్తామని చెప్పి నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. కుటుంబంలో ప్రతి మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తింపజేయాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలం గడిచినా రైతులకు రైతు బంధు ఇవ్వకుండా తాత్సా రం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, పంటలు పండిపోయి, కరువు పరిస్థితులు వచ్చాయని అన్నారు. ఎండకాల సీజన్‌లో ప్రారంభం అవ్వడంతో ప్రజలు త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని త్రాగునీటి వసతి కల్పించడంలో విఫలం అయ్యిందని అన్నారు. వేసవిలో కరెంటు కష్టాలు తప్పవన్నారు. గడిచిన పదేళ్ళ కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుందని అన్నారు. త్రాగునీరు, విద్యుత్, వైద్యం, కరెంటు రంగాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించలేదని అన్నారు. ఎండాకాలంలో కరెంటు తీగలకు బట్టలు ఆరేసే రోజులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని, అదే ఒరవడితో పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవితను మరోసారి గెలిపించాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అంటూ ప్రజలను మభ్యపెడుతుందని, వారి మాయమాటలు నమ్మవద్దని అన్నారు. భద్రాచలం ప్రజల మెరుగైన రవాణా సౌకర్యం కోసం రెండవ బ్రిడ్జి నిర్మాణానికి తానే కృషి చేసానని అన్నారు. గిరిజన యూనివర్సిటీ కొరకు కేంద్రప్రభుత్వంతో పాటు పలు దఫాలుగా చర్చించి ఇదే విషయాన్ని పార్లమెంట్ సమావేశాల్లో సైతం లేవనెత్తానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి నన్ను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు. అనంతరం పార్టీ నియో జకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల్లో వ్యవహరించాల్సి న విధి విధానాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల, వెంక టాపురం, దుమ్ముగూడెం, వాజేడు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు అన్నెం సత్యాలు, సోయం రాజారావు, గంపా రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, మానె రామకృష్ణ, లంకరాజు, కోటేరుశ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరాజు, ముమ్మనేటి అరవింద్, తాళ్ళపల్లి రమేష్‌గౌడ్, తాండ్ర రమణారావు, బ్రహ్మానందరెడ్డి, కాకి అనిల్, మాజీ సర్పంచ్ కాపుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ ప్రసాద్ విద్యాలయానికి వితరణ

## ఎన్ఆర్ఐ ఫౌండేషన్ డిజిటల్ టీవి

క్రైం ఖమ్మం, మార్చి 16, ప్రభాతవార్త:–

నగరంలోని పోలీస్ కమీషనర్ కమీషనరేట్ పరిధిలో శ్రీకృష్ణ ప్రసాద్ మోమోరియల్ విద్యాలయానికి శనివారం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ డిజిటల్ టీవి అందజేశారు.సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాలకు విద్యనందించాలనే లక్ష్యంతో పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న విద్యాలయానికి పరికరాలు పంపిణీ చేశారు.

పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ చేతుల మీదుగా ప్రిన్సిపల్ వితరణ క్రింద వీటిని అందజేసిన అనంతరం మాట్లాడుతూ సామాజిక సేవలో తమ వంతు పాత్ర పోషిస్తున్న ఎన్ఆర్ఐ పౌండేషన్‌ను అభిన ందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఆర్ఐ రామ రావు, జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు నిర్వహకులు పాల్గొన్నారు.

# ఖమ్మం వ్యవసాయ "మార్కెట్"కు మహర్ధశ

ఖమ్మం,ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలోనే ప్రపథమంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు మహార్ధశ పట్టనుంది.మోడల్ మార్కెట్‌గా మార్చాలనే లక్ష్యంతో అడుగులు దిశగా ముందుకు సాగుదాం.పోల్యూషన్ లేని మార్కెట్‌గా రూపొందించాలని తన ముందున్న కర్తవ్యం.దీనికి అధికారులు సత్వరమే ప్రణాళికలు సిద్ధం చేయాలి.రైతు మనుగడకోసం తొలి విడతగా ఖమ్మం మార్కెట్‌కు రాష్ట్ర స్థాయిలోనే రూ.100కోట్లు నిధులు రాబోతున్నాయి.ఖమ్మం మార్కెట్‌ను తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఆదర్శంగా అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. మార్కెట్‌లో జీరో వ్యాపారానికి తావు లేకుండా చూడాల్సి న బాధ్యత అధికారుల మీద ఆధారపడి ఉంది.ఎట్టి పరిస్థితుల్లోనూ మార్కెట్‌కు చెడ్డపేరు తీసుకువస్తే సహించే ప్రసక్తే ఉండదు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్తానంలో దేవుని పూజించడం కన్నా రైతులను పూజిస్తే దేశం సుభిక్షంగా ఉంటుంది. మార్కెట్ కమిటీ పనులు త్వరితగతిన పూర్తి చేసి వ్యాపారులకు, ట్రేడర్లకు రైతులకు మద్య ఎక్కడా కూడా తేడా రాకుండా సమన్వయ పద్ధతిలో జాగ్రత్తలు తీసుకోవాలి.రైతుకు సరియైన ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ దేశంలో పంటలు పండించడంలో ప్రపంచంలోనే భారతదేశం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సుమారు 50లక్షల వ్యయంతో మార్కెట్ కమిటి కార్మికులకు శనివారం ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రణాళిక బద్ధంగా ఖమ్మం మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దాలంటే ఎంత ఖర్చు అవుతుందనే ప్రక్కనే ఉన్న వ్యవసాయ శాఖ సంచాలకురాలు లక్ష్మిభాయిని అడిగిన వెంటనే రూ.100కోట్లు నిధులు అవసరమని వివరించిన దానికి స్పందించిన మంత్రి ఫైల్ సిద్ధం చేయాలని అక్కడిక్కడే ఆదేశించారు. మార్కెట్‌లో వ్యాపారులు రైతులను మోసం చేయకుండా చర్యలు తీసుకోవాలని మంచిగా పనిచేస్తామని ఉద్దేశ్యంతో ఖమ్మం మార్కెట్ కమిటి సెక్రటరీగా పాదూరు ప్రవీణ్‌రెడ్డిని నియమించడం జరిగిందని సభలో ప్రకటించారు. అదే విధంగా మార్కెట్‌లో అర్ధ జీరో బిల్లు వ్యాపారానికి స్వస్తి పలకాలని,మోడల్ మార్కెట్ అంటే పోల్యూషన్ లేని మార్కెట్‌గా తీర్చిదిద్దడమే తన ఆశయమన్నారు. ప్రతి యేటా మార్కెట్‌లో పనిచేసే కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తామని తొలి విడతగా 2760మంది వివిధ శాఖల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి రూ.50లక్షల వ్యయంతో దుస్తులు పంపిణీకి నిధులు మంజూరు చేశామన్నారు.గత పాలకులు నిర్లక్ష్యం వల్ల నగరంలో నీటి కొరత ఏర్పడిందని తద్వారా ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలని హితవు పలికారు.రాబోయే 20రోజులకు సరిపడా 5టిఎంసీల నీటిని ఇరిగేషన్‌శాఖతో మాట్లాడి కొట్లాడి తీసుకురావడం జరిగిందనా న్నరు.నగరంలో నీటి ఎద్దడి లేకుండా కర్ణాటక రాష్ట్రంలోని నీటి కొనుగోలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు.రాష్ట్రంలో ఇప్పటికే నీటి కొరత ఏర్పడటానికి గతంలో ముందస్తు ప్రణాళికలు లేకపోవడమే ప్రధాన కారణమని గత పాలకులు తప్పిదం వల్ల ఇప్పుడు ఈ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఖమ్మం మార్కెట్‌లో అవినీతి రహిత మార్కెట్‌గా పనిచేయాలని, చెడ్డపేరు తీసుకువస్తే చూస్తు ఊరుకునే ప్రసక్తి ఉండదని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటి డైరెక్టర్ అజ్మీర రాజు, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ అధికారి ఆలీం, సెక్రటరీ పి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ పోలవరపు వీరాంజనేయులు,ఉమ్మడి ఖమ్మం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధ్యక్షుడు తాడేపల్లి కిరణ్, గ్రేట్ టు కార్యదర్శి బజారు, దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ మాణికొండ రాధాకిషోర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మాజీ రైతు సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

## ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య

కార్పోరేషన్,మార్చి16, ప్రభాతవార్త:–



ప్రభుత్వా ఆసుపత్రిని శుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు ఇవ్వాలని ప్రభుత్వ హాస్పిటల్ బి.వెంకటేశ్వరరావుకు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య మాట్లాడుతూ ఒక వైపు పస్తులతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున కార్మికులకు సకాలంలో జీతాలు రాక కుటంబాలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నాయని వారు ఆరోపించారు.ఖమ్మంజిల్లాలో సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, మధిర, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెంలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. తక్షణమే వారికి జీతాలు చెల్లించాలని ఐఎఫ్‌టియు డిమాండ్ చేశారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, జిల్లా నాయకులు పి.రామదాసు, ఏ.శరత్, రమేష్, పాపారావు, కుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

## దమ్మపేటలో పొట్టిశ్రీరాములు జయంతి కార్యక్రమం



దమ్మపేట, మార్చి 16 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలో అమరజీవి పొట్టిశ్రీరాములు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ టౌన్ అధ్యక్షులు దారా ప్రసాద్, మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, వాసవిక్లబ్ ప్రెసిడెంట్ అత్తులూరి సతీష్, జెడ్పీటీసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, పసుమర్తి సాయిరాం, చారుగుండ్ల ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలను సందర్శించిన తుమ్మల మనవడు హితేష్

### విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ



దమ్మపేట, మార్చి 16 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దురదపాడు ప్రాథమిక పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనవడు వల్లభనేని హితేష్ శనివారం సందర్శించారు. విద్యార్థులతో హితేష్ ముచ్చటించి వారి ప్రగతిని పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, బిస్కెట్ ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు కావల్సినవి హితేష్‌తో తెలుపగా తాతతో మాట్లాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాని ప్రసాద్, శేషుబాబు, కెవి, అప్పారావు, కాసాని మంగేశ్వరావు, ఎర్రవంసతరావు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



ముదిగొండ,మార్చి 16, (ప్రభాతవార్త : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాణాపురంలో 2005-06 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమలో ఒక్కడైనా తమ్మారపు వేణు గత సంవత్సరం ఇదే రోజున యాక్సిడెంట్‌లో మరణించడంతో తమ స్నేహితుడు ప్రథమ వర్ధంతిని ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలనే సంకల్పంతో స్నేహితులందరూ కలిసి ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు వెలుతున్న ప్రతి విద్యార్థికి పరీక్ష సామాగ్రిని చట్టు వేణు జ్ఞాపకార్థంగా శనివారం బాణాపురం హైస్కూల్‌లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో క్షయా వాధిపై శిక్షణ

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 16 : మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం 5 సంవత్సరాల లోపు పిల్లలకు సోకే క్షయా వ్యాధిపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు, స్వాతి, ప్రభాకర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె మినీ బస్‌డిపో ఏర్పాటుకు కృషి



అశ్వారావుపేట అర్బన్, మార్చి 16 (ప్రభాతవార్త): స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ఆర్‌టిసి బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ పరిసరాలను, శుభ్రత తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని, ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా చూడాలని కంట్రోలర్‌కు తెలిపారు. అశ్వారావుపేట ఆర్‌టిసి బస్‌స్టాండ్‌లో మినీ బస్‌డిపో ఏర్పాటుకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



దరఖాస్తు నమోదను పరిశీలించిన జారె

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు. దరఖాస్తులు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఎమ్మెల్యే జారె మీడియా సమావేశం



అశ్వారావుపేట రూరల్, మార్చి 16 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత్ బస్ ప్రయాణం, రాజీవ్‌ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, 200ల యూనిట్ లోపు వారికి ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిందని అన్నారు. వీటితో పాటు తాను నియోజకవర్గంలో దాదాపు రూ.17.50కోట్లతో ఈ రెండున్నర నెలల కాలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయడం జరిగిందని అన్నారు. కాగా పలు పనులు పూర్తికావస్తున్నాయని అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఈ నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని నిరంతరం ప్రజా సేవే ధ్యేయంగా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. కాగా 16 కార్పొరేషన్‌లను ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## 18న పండితాపురం పశువుల సంత వేలం

కామేపల్లి, మార్చి 16 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పండితాపురం పశువుల వారాంతపు సంత బహిరంగ వేలం ఈ నెల 18న ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు పంచాయితీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూలు శనివారం తెలిపారు.పీసా చట్టం ప్రకారం పంచాయితీ పరిధిలోని ఎస్టీలు మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు.కుల ధృవీకరణ పత్రం సమర్పించడమే గాక ధరావత్ నగదు రూ.30లక్షలు, సాల్వెన్సీ కింద రూ.5లక్షలు డీడీ లేదా నగదు రూపంలో చెల్లించాలని వారు సూచించారు.

# నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ బీఆర్ఎస్ నిరసన



కల్లూరు, మార్చి 16 (ప్రభాతవార్త: బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ను ఈడి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో బీఆర్ఎస్ కల్లూరు మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పంపు, ఇంటిపన్నుల వసూళ్లు



మధిరరూరల్, మార్చి 16, (ప్రభాతవార్త): మధిర మునిసిపాలిటీలో గత కొన్నిరోజులుగా సిబ్బంది పంపు, ఇంటిపన్నులను ముమ్మరంగా వసూలు చేస్తున్నారు. పన్నుల వసూళ్లలో భాగంగా శనివారం మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత ప్రాపర్టీ ట్యాక్స్‌ను కట్టారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఆర్‌ఐ కె.రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడ్ అమలుతో ఫ్లెక్సీల తొలగింపు




అశ్వారావుపేట రూరల్, మార్చి 16 (ప్రభాతవార్త): ఎన్నికల సంఘం శనివారం నుండి ఎన్నికల కోడ్‌ను అమలు చేసింది. ఈ నేపధ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పలు పంచాయతీల్లో రాజకీయ పార్టీల నాయకులకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలను తొలగించారు. అదే విధంగా విగ్రహాలకు ముసుగులు తొడిగారు.

## కొమరం భీమ్ ఆదివాసీ కార్పొరేషన్ పట్ల హర్షం

అశ్వారావుపేట టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొమరంభీమ్ ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆదివాసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పలు పంచాయతీలకు చెందిన ఆదివాసీలు అశ్వారావుపేటలో గల కొమరం భీమ్ విగ్రహం వద్దకు చేరుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కొమరంభీమ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.




## ఏనాడు జెండాను తాకని వారికి పదవులా ..?

**-డీసీసీ అధ్యక్షుడిని తప్పుదారి పట్టిస్తున్న కొన్ని శక్తులు**

*దుమ్ముగూడెం, మార్చి16, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ జెండాను ఏ నాడు పట్టుకోని, తాకని వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇవ్వడం అన్యాయమని, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యను తప్పుదోవ పట్టించి పదవి వ్యామోహంతో ఆర్థిక బలంతో పార్టీలో పదవులను కొన్ని శక్తులు చేజిక్కించుకున్నాయని దుమ్ముగూడెం మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు ఆరోపించారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దర్శి సాంబశివరావు అధ్యక్షతన దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లతో శనివారం ఒక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ .. భద్రాచలం డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందో నిజమైన కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదని, వారంతా అయోమయంలో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండడం వల్ల గోడమీద పిల్లులు సైతం పార్టీ వైపు దూకుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. పదవులు ఆశించి ఎన్నో ఎండ్లుగా పనిచేస్తున్న నిజాయతీ, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించాలని జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్, డీసీసీ సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లంకా శివకుమార్, మాజీ సర్పంచ్‌లు మడకం నాగేంద్రబాబు, వర్సా చిన్నారావు, కాంగ్రెస్ నాయకులు మండపాటి అప్పిరెడ్డి, తెల్లం భీమరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పరిమి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య తన నివాసంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పరిమి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని బలపరుస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజలలో తీసుకుని వెళ్ళి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, పట్టణ వాసులు శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థులకు ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలి

**-10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి**

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మనస్సులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఏకాగ్రతతో మనస్సు పెట్టి ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు బాగా రాసి ఏ గ్రేడ్‌లో పాస్ కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. సోమవారం నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలు ప్రశాంతంగా వ్రాసేందుకు సంబంధిత ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేశారని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్ళకు గురికావద్దని, భయపడవద్దని, నిర్భయంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు 55, వసతి గృహాలు 21, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు 03, మొత్తం 70 ఇన్స్టిట్యూషన్‌లలో 2587 మంది 10వ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గాను 38 మంది 10వ తరగతి పిల్లలు లాంగ్ ఆబ్సెంట్ ఉన్నారని, ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న వారిలో బాలురు 1139, బాలికలు 1410 కలిపి 2549 మంది పిల్లలు పరీక్షలకు హాజరవుతున్నారని, అందుకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరవేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల వెంట పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్ళడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షలను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బ ందీగా నిర్వహించాలని, పరీక్షలు జరుగు సమయంలో వైద్య సిబ్బంది, ప్రతి పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉండాలని, పారిశుద్ధ్యం, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థిని, విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించి ఐటిడిఏకు మంచి పేరు తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిల్లలందరూ ఎటువంటి భయం లేకుండా, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాదించాలని ఆకాంక్షించారు.

## చెక్‌డ్యాం నిర్మాణ పనులకు శంకుస్థాపన

**-శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని లచ్చిగూడెం, గుర్రాల బయలు గ్రామాల సమీపంలో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులకు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ .. మారుమూల గిరిజన గ్రామాలకు సాగునీరు అందించేందుకు వృధాగా వాగుల్లో పోతున్న నీరును ఆపేందుకు వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించడం వలన భూగర్భజలాలు పెరగడంతో పాటు రైతులకు సాగునీరు కూడా అందుతుందని ఆయన తెలిపారు. చెక్‌డ్యాం నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు త్రాగునీరు అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, ఇరిగేషన్ అధికారులు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ పథకాలే మహిళలకు, అన్ని వర్గాల పేదల అభివృద్ధికి నిదర్శనం

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలోని మహిళలకు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిదర్శనమని పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు తహసిల్దార్ ముజాహిద్ అధ్యక్షతన శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకు మేలు జరిగే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు. మహిళలు



బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుందని, తద్వారా సమాజం, రాష్ట్రం బాగుంటుందని నమ్మి రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు నాలుగు అమలు చేశారన్నారు. మహిళ పేరుతోనే ఇళ్ళు రాబోతున్నాయని, గత ప్రభుత్వంలో మాదిరిగా ఎవరికి లంచాలు ఇవ్వాల్సిన పనిలేదని ఎవరి సిఫార్సులు అవసరం లేదన్నారు. భారతదేశంలో మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్న రాష్ట్రాల్లో కూడా మహిళలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మహిళలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారని అన్నారు. జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఆర్ఐలు ముత్తయ్య, నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, క్రాంతిరెడ్డి, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది భజన సతీష్, కైపు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యువజన నాయకులు భజన ప్రసాద్, మంద నాగరాజు, చిప్ప రాజు, దాసరి సాంబ, అశోక్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరైన పోషణ పరిపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## గ్రామాల్లో పోషణ లోపం ఉండకూడదు

చింతకాని, మార్చి 16, ప్రభాతవార్త

సరైన పోషణ కలిగి ఉంటే పరిపూర్ణమైన ఆరోగ్యాన్నిస్తుందని అడిషనల్ సిడిపిఓ శివమ్మ తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ సెక్టార్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరికి పోషణ లోపం ఉండకూడదనే ప్రభుత్వాల లక్ష్యమని ఆమె తెలిపారు. పిల్లలు, బాలికలు, మహిళలకు పోషణ లోపం నుంచి విముక్తి కలిగించేందుక



సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా ప్రతి ఒటికి పోషకాహారం, తాగునీరు పరిశుభ్రతలపై



వివరించారు. అంతేకాకుండా మెరుగైన శక్తి సామర్థ్యాలను పెంపొందించి వారికి సార్థకం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు వసంత, తదితరులు పాల్గొన్నారు.

## కవిత అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



బోనకల్, మార్చి 16, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి కూతురు, ఎమ్మెల్సీ కవితను ఈడి అధికారులు అక్రమంగా అరెస్ట్ చేశారంటూ బోనకల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం మోడీ దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి బానోతు కండ, పార్టీ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావులు మాట్లాడుతూ కావాలనే పార్లమెంట్ ఎన్నికల వేళ బజెపి బిఆర్ఎస్‌ను దెబ్బ తీయాలనే ఇలా కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ఇలాంటి అక్రమ అరెస్టలతో బిఆర్ఎస్ పార్టీని దెబ్బ తీయాలని చూస్తే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాల్సి ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చల్ది ప్రసాద్, తేలూరి రమేష్, మోర్ల నర్సింహారావు, నోముల వెంకటేశ్వరరావు, దూప కృష్ణ, పండగ సీతారాములు, గోంగూర రమేష్, తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



మధిరరూరల్, మార్చి 16, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయటం పట్ల శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. శనవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగా అప్పారావు, మిరియాల రమణగుప్తా, కోనా ధనికుమార్, నాళ్ల శ్రీనివాసరావు, రంగా శ్రీనివాస్, వేముల తిరుపతిరావు, పల్లపోతుల ప్రసాద్, వనమా కిరణ్, కురువెళ్ల కృష్ణ, ఇరుకుళ్ల సురేష్, కోనా నర్సింహారావు, చలువాది కృష్ణమూరినత, సందీప్ పాల్గొన్నారు.

### పొట్టిశ్రీరాముల జయంతి వేడుకలు

శ్రీవాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపంనందు శనివారం పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్యాణమండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టిశ్రీరాములు జీవిత చరిత్ర గురించి కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శ్రీనివాసరావు, పబ్బతి జగదీష్, కుంచం కృష్ణారావు, పల్లపోతు ప్రసాదరావు, పబ్బతి మల్లిఖార్జున్‌రావు, నర్సింహారావు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మధిరరూరల్, మార్చి 16, ప్రభాతవార్త:

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మధిర మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి టి.కార్తీకరెడ్డి అన్నారు. శనివారం మధిర కోర్టులో జాతీయ మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. రెండు లోక్‌అదాలత్ బెంచీలు ఏర్పాటుచేసి 1045కేసులను పరిష్కరించారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 81క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా, రూ.144100జరిమానా విధించారు. రెండు సివిల్ కేసులు రాజీ అయ్యాయి. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 129క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా రూ.1.20లక్షల జరిమానా విధించారు. ఆరు సివిల్ కేసులు పరిష్కారమయ్యాయి. ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం.అబ్రహం నేతృత్వంలో జరిగిన లోక్‌అదాలత్ బెంచ్‌లో 527కేసులు పరిష్కారం కాగా రూ.55350జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీలు నాగలక్ష్మి, భద్రయ్య, న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## యూఎస్‌లో పీజీ సీటు సాధించిన డాక్టర్ సంధ్య లక్కిరెడ్డి

మధిరరూరల్, మార్చి 16, ప్రభాతవార్త:



శ్రీసంధ్య మోటార్స్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్‌రెడ్డి కుమార్తె డాక్టర్ సంధ్య లక్కిరెడినడ యూపీఎస్‌లో సౌత్ జార్జియా మెడికల్ సెంటర్ నందు ఇంటర్నల్ మెడిసిన్ పోస్టు గ్రాడ్యుయేషన్‌లో సీటు సాధించారు. జూలై 2024నుంచి ఈ కోర్సులో ప్రవేశం పొందతారు. డాక్టర్ సంధ్య 2022లో కాటూరి మెడికల్ కాలేజీ నుంచి ఎంబీబీఎస్‌లో డిస్టింక్షన్ సాధించారు. ఆతర్వాత యూఎస్ఎంఎల్ఈ ద్వారా ఇంటర్నేషనల్ మెడిసిన్ పీజీలో సీటు సాధించారు. సంధ్యకు ప్రముఖ కార్డియాలజిస్ట్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కుడుముల వెంకట్రామిరెడ్డి, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, విద్యాలత, కటికల కృష్ణారెడ్డి, మడుపల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు బూసా కోటేశ్వరరావు, సుమ దంపతులు అభినందనలు తెలిపారు.

## బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల కుమ్మక్కుతోనే కవిత అరెస్టు

మధిరరూరల్, మార్చి 16, ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల కుమ్మక్కుతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ ఆరోపించారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణతల్లి విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతుందని విమర్శించారు. ఇలాంటి చర్యలను ధైర్యంగా ఎదుర్కొంటామని, ఉద్యమ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, నాయకులు అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రజాప్రతినిధులను అవమానపరిచిన పంచాయతీ అధికారి

### శిలాఫలకంపై తనపేరు రాయలేదంటూ ఆవేదన

### ఎన్నిసార్లు చెప్పినా మారని తీరు-పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు

చింతకాని, మార్చి 16, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజాప్రతినిధులను కొందరు పంచాయతీ అధికారులు ఘోరమైన అవమానానికి గురి చేస్తున్న సందర్భాలు మండలంలో చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్లితే ఈనెల 10న మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామ శివారు నుంచి రాఘవాపురానికి వెళ్లే లింక్ రహదారికి మధిర శాసన సభ్యులు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క రెండుకోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ఆ లింక్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా 3కోట్ల 20 లక్షల రూపాయలతో రెండు కిలోమీటర్ల మేర మరో బిటిరోడ్డు నిర్మాణం కోసం కూడా నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. ఇలా శంకుస్థాపనల ఏర్పాటుకు చేసిన శిలాఫలకంపై లచ్చగూడెం ఎంపిటిసి సభ్యులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు గురజాల హనుమంతరావు పేరు పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధికి కనీసం సమాచారం ఇవ్వలేదని, శిలాఫలకంపై పేరు కూడా నమోదు చేయలేదని ఆయన వాపోయారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## విద్యార్థుల బంగారు భవితకు పునాది విద్య



చింతకాని, మార్చి 16, ప్రభాతవార్త

విద్యార్థుల బంగారు భవితకు పునాది విద్య, క్రమశిక్షణ, సమయ పాలన అని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిశ రామమోహన్‌రావు అన్నారు. పందిళ్లపల్లి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ పరిశ పుల్లయ్య శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం రాంమోహన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులు గర్వించదగ్గ పిల్లలుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వినయం, విలువలు కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. తల్లిదండ్రులు ఎంతోమంది తాము కష్టపడుతూ తమ పిల్లలు కష్ట పడకూడని, పిల్లలు ప్రయోజకులు కావాలని కలలు కంటున్నారని వారి కలలు సాకారం అయ్యేలా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని పరిశ పుల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుశీల, కవిత, శ్రీనివాసరావు, శివనారాయణ, సరిత, సుజాత, మహేశ్వర్, షర్మిల కుమారి, మహిముదాబేగం, జ్యోతి, నాగమణి, హరిత, కవిత, నాగేంద్రమ్మ, కృష్ణ, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు పార్టీ, నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటాం

**- ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా వనమా ఆధ్వర్యంలో నిరసన**

కొత్తగూడెం, మార్చి 16 - (ప్రభాతవార్త):
ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటామని, అరెస్టులతో కేసీఆర్ కుటుంబాన్ని భయపెట్టలేరని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బస్టాండ్ సెంటర్లో భారీ నిరసన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా, కో ఆప్షన్ మెంబర్ కొట్టి వెంకటేశ్వర్లు, అన్వర్‌పాషా, అనుదీప్, మోరె భాస్కర్, సత్యనారాయణ, యూసుఫ్, క్లాసిక్ దుర్గ, రతన్ నాయక్, మోతి, తొగరు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, దుర్గేష్, హుస్సేన్, హమీద్, హైమద్, పిల్లి కుమార్, తెలుగు అవోక్, కన్నీ, పూర్ణ, బాబీ తదితరులు పాల్గొన్నారు.









## బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క అరెస్టును ఖండిస్తూ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, కొల్లు పద్మ, కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మోతి, పూర్ణ, అన్వర్‌పాషా, అనుదీప్‌లు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.



## ఎమ్మెల్యే వార్డులోనే అభివృద్ధి పనులకు దిక్కులేదు



చుంచుపల్లి, మార్చి 16 - (ప్రభాతవార్త):
మండల పరిధిలోని ఎమ్మెల్యే సొంత నివాసం ఉన్న విద్యానగర్‌కాలనీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం ద్వారా ఎమ్మెల్యే లైన్‌లో సుమారు రూ.75 లక్షల వ్యయంతో మూడు సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి రోజులు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదని తక్షణమే పనులు ప్రారంభించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి విద్యానగర్ కాలనీ పంచాయతీలో పర్యటించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తూతూ మంత్రంగా శంకుస్థాపన చేస్తూ హడావుడి చేస్తున్నారే తప్ప పనులు జరుగుతున్న తీరు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా శంకర్, కవిత, మాలోత్ దంజ్యా, భారతి, లీలా, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ కమ్యూనిటీ సింగింగ్ శిక్షణా శిబిరం ముగింపు



కొత్తగూడెం, మార్చి 16 - (ప్రభాతవార్త):
భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభమైన కమ్యూనిటీ సింగింగ్ శిక్షణా శిబిరం శనివారంతో ముగిసింది. కోల్‌బెల్టు పరిసర ప్రాంతాల్లోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన సింగరేణి పాఠశాల, ప్రైవేట్ పాఠశాల 100 మంది విద్యార్థులకు దేశభక్తి పెంపొందించేందుకు గాను సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్కులో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా శిబిరం ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు దేశభక్తి నాయకత్వ లక్షణాలు, విపత్తుల సమయంలో ధైర్యంగా ముందుకు వెళ్లి సేవ చేసే విధంగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవర్చుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్‌తో పాటు ఏజీఎంలు కే.శ్రీనివాసరావు, డీవైపీఎంలు సుశీల్‌కుమార్, కిరణ్‌కుమార్, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈడీతో బీజేపీ రాజకీయాలు చేస్తోంది



చండ్రుగొండ, మార్చి 16 - (ప్రభాతవార్త):
కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాజకీయాలు చేస్తోందని జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి విమర్శించారు. శనివారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేశారు. మోదీ ప్రభుత్వం మతం పేరిట రాజకీయాలు, ఈడీ పేరుతో బీఆర్ ఎస్‌ను బెదిరించాలని చూడటం సరికాదన్నారు. ఎన్నికలు వస్తునతంటాయి. పోతుంటాయి... రాజకీయాలు హుందాగా చేయాలన్నారు. లోకసభ ఎన్నికల నోటిఫికేషన్‌కు రెండు రోజుల ముందు ఈడీ దాడులు చేయడం సరికాదన్నారు. దేశంలో కేంద్రాన్ని వ్యతిరేకించే పార్టీలను లేకుండా చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేశ్వరరావు, సూర వెంకటేశ్వరరావు, భూపతి రమేష్, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, చాపలమడుగు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



చండ్రుగొండ, మార్చి 16 - (ప్రభాతవార్త):
సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ అన్నారు. మొత్తం 286 మంది విద్యార్థులు ఉండగా అందులో 135 మంది బాలికలు, 151 మంది బాలురు ఉన్నారు. తెలుగు మీడియంలో 160 మంది, ఇంగ్లీష్ మీడియంలో 126 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇద్దరు సూపరింటెండెంట్లు, మరో ఇద్దరు డిపార్ట్‌మెంట్ అధికారులు, 16 మందిఇన్విజిలేటర్లు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్‌లు నియమించినట్లు చెప్పారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చండ్రుగొండ, మార్చి 16 - (ప్రభాతవార్త):
చండ్రుగొండలోని 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ ఎంఎల్ నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ



జూలూరుపాడు, మార్చి 16 - (ప్రభాతవార్త):
మండలంలోని పాపకొల్లు గ్రామంలో జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జరగబోయే ఎస్ఎస్‌సీ బోర్డ్ ఎగ్జామ్స్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు అవసరమైన ప్యాడ్, పెన్నులు, వాటర్ బాటిళ్లను శనివారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రటరీ కొదుమూరి కోటేశ్వరరావు అందజేశారు. పిల్లలు పరీక్షలు మంచిగా రాయాలని, ధైర్యంగా ఉండి ప్రశాంతమైన వాతావరణంలో చదువుకుంటూ పాపకొల్లు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మీరా సాహెబ్, కరాటే మాస్టర్ నవీన్ రాథోడ్, అరిగెల నరసింహారావు, గుగులోత్ శ్రీనివాసరావు, మద్దిశెట్టి వంశీ, యాసం కృష్ణయ్య, మద్దిశెట్టి ప్రకాశ్, పూరేటి తిరుపతిరావు, ముల్లపాటి అప్పారావులు పాల్గొన్నారు.

## బోరుబావుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన లేళ్ల



జూలూరుపాడు, మార్చి 16 - (ప్రభాతవార్త):
మండలంలోని వెంగన్నపాలెం, కరివారిగూడెం, తవిసిగుట్ట, దుబ్బతండా గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం ముందస్తు చర్యలు చేపట్టారు. తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాల వివరాలను సొసైటీ ఛైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ద్వారా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బోరు బావుల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు బోరుబావుల ఏర్పాటుకు కావడంతో ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్‌రావు, కాకర్ల ఎంపీటీసీ పొన్నకంటి సతీష్‌కుమార్, మంగీలాల్ నాయక్, వేల్పుల నరసింహారావు, జోగారావు, అల్లాడి లింగారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, తోట శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ జ్ఞానేశ్వర్

జూలూరుపాడు, మార్చి 16 - (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎల్‌సీడీసీ స్టేట్ మానిటరింగ్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి సర్వేని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరూ కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, తొలి దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని, అందులో భాగంగానే ప్రతీ ఊరిలో దాగి ఉన్న వ్యాధిగ్రస్తులను గుర్తించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏరాపటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు జి.భద్రు, డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ రత్నకుమార్, ఏఎన్ఎం రాణి, ఆశాలు పాల్గొన్నారు.

# 'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

## - జిల్లాలో 12,341 మంది రెగ్యులర్ విద్యార్థులు
## - ఈ నెల 18 నుంచి పదవ తరగతి పరీక్షలు
## - డీఈఓ వెంకటేశ్వరచారీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 16 - ప్రభాతవార్త:



ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నపదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికిఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ తెలిపారు. జిల్లాలో 12,341 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానుండగా వారిలో బాలురు 5901, బాలికలు 6440, సప్లమెంటరీ విద్యార్థులు 667 మంది హాజరుకానున్నారన్నారు. రెగ్యులర్ విద్యార్థుల కోసం 70 సెంటర్లు, సప్లమెంటరీ విద్యార్థుల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ పరీక్షల నిర్వహణకు మొత్తం 73 సెంటర్లకు గాను 73 చీఫ్ సూపరింటెండెంట్లు, 73 డిపార్ట్‌మెంటల్ అధికారులు, 887 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారు. ప్రతీ సెంటర్‌కు ఒక సిట్టింగ్ స్క్వాడ్‌ను, 5 ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడం కోసం ప్రభుత్వం జిల్లాకు ఒక పరిశీలకులను నియామకం చేసిందని, ప్రతీ సెంటర్‌లో ఇన్ఫ్రాస్ట్రక్చర్, మంచినీరు, టాయిలెట్లు, ఫ్యాన్స్, డెస్క్ బెంచీలు, సీసీ కెమేరాలు, హెల్త్ సిబ్బంది, పోలీసులను ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని సెంటర్లను మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ఈ సిబ్బందికి అందజేయడం జరిగిందన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, ప్రతీ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. మరింత సమాచారం కోసం పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు – 9989027943ని సంప్రదించాలని డీఈవో సూచించారు.

# కులగణన చేసి మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

## - మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో పిడమర్తి రవి



కొత్తగూడెం, మార్చి 16 - ప్రభాతవార్త:

తెలంగాణ సీఎం రేవంత్‌రెడినడ కులగణన చేస్తామని ప్రకటించిన దృష్ట్యా గణన అనంతరం మాదిగల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు రిజర్వేషన్లు కల్పించాలని మాదగ జేఏసీ వ్యవస్థాపకుడు, తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రకృతి ఆశ్రమంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగలకు న్యాయం చేయాలని పోరాడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిమాండ్ చేసిన విధంగా మాదిగలకు ఏడు శాతం కల్పిస్తే నష్టం జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా 12 శాతం ఉన్నారన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మాదిగ జేఏసీ కార్యాచరణ తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసి ఈనెల 30న సంగారెడినడ మాదిగలతో బహిరంగ సభనిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, సిద్దెల తిరుమలరావు, గద్దల రమేష్, వెంకటరమణ, ఆరెం రామయ్య, వేల్పుల నరసింహారావు, సిద్దెల రవి, సంపత్, కే.శ్రీనివాస్, జానీ, ఉజ్జీవ్, రాజేష్, కొట్టి శేషు, పోతురాజు నాగరాజు, గద్దల రమేష్, అదురి రవి, భీమ్‌రాజు, మోదుగు సుగుణారావు, ఆదాం, చీకటి ప్రసాద్‌లు పాల్గొన్నారు.



# ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని అమరజీవి పొట్టి శ్రీరాములు



పాల్వంచ అర్బన్, మార్చి 16 - ప్రభాతవార్త:

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు సైతం లెక్కచేయని అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పాల్వంచ వనిత వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పాల్వంచ మండల అధ్యక్షుడు చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్, పెండ్యాల రోజాలక్ష్మీ, బ్యాంకు చారీ, దొడ్డా రవి, గూడెపు శ్రీనివాస్, మహంకాళి సాయి, వనిత వాసవీ క్లబ్ అధ్యక్షురాలు గుబ్బ దుర్గ, పొన్నూరు శ్రీదేవి, రేపాక పద్మజ, కంతాల జగదీష్, గాధంశెట్టి కుమార్, పెండ్యాల శేషు, నాంపల్లి వేణు, మానేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మంచినీటి ట్యాంకు ప్రారంభం



చంద్రుగొండ, మార్చి 16 - ప్రభాతవార్త:

మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సింగరేణిసంస్థ సహకారంతో నిర్మించిన వాటర్‌ట్యాంకును జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ రసూల్, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మీలు శనివారం ప్రారంభించారు. గ్రామంలోని తాగునీటి ఎద్దడి ఉన్న వీధులకు ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు పైప్‌లైన్ల నిర్మాణానికి కలెక్టర్ రూ.4 లక్షల నిధులు మంజూరు చేశారు. పైప్‌లైన్ విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, సెక్రటరీ శివ, నాయకులు ధరావత్ రామారావు, మచ్చా కుమార్, పసుపులేటి మంగయ్య, జాకీర్ , మంగయ్య, ఆకుల రాము పాల్గొన్నారు

# బ్రహ్మాల్మకుంటలో పోలీస్ కవాతు



పెనుబల్లి, మార్చి 16, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో పెనుబల్లి మండలంలో సమస్యాత్మక గ్రామమైన బ్రహ్మాలకుంటలో రాష్ట్ర కేంద్ర బలగాలతో శనివారం వియం. బంజర్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఎవరూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా తీవ్రమైన చర్యలుంటాయని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వియం. బంజర్ ఎస్సై వెంకటేష్ కోరారు.

# ఎమ్మెల్యే జారెను సన్మానించిన ఎంపిపి

అశ్వారావుపేట అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఘనంగా సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే జారె మొదటి సారిగా కార్యాలయానికి వచ్చిన నేపథ్యంలో ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సీతారామరాజు, ఎంపిటిసి వేముల భారతి, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె పాషా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# కవిత అక్రమ అరెస్టుకు బీఆర్‌ఎస్ నేతల నిరసన

ములకలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :

బీఆర్‌ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వంలో బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి మోదీ డౌన్ డౌన్ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్‌కు ముందురోజు బీజేపీ ప్రభుత్వం ఈడీని ఉసిగొలిపి బీఆర్‌ఎస్, కేసీఆర్‌ను లక్ష్యం చేసుకుని రాజకీయంగా ఇరుకున పెట్టాలని కవితను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు శెనగపాటి సీతారాములు, కొండవీటి రాజారావు, కొమరయ్య, బిక్కుమళ్ల సుధాకర్, పుష్పాల చందర్‌రావు, బైటి రాజేష్, వాడే నాగరాజు, గుంట్రు కృష్ణ, కర్నాటి రమేష్, కష్ణ, నల్లబెల్లి వెంకటేశ్వర్లు, గూడపాటి సురేష్, పుల్లారావు, దానియేల్, బాలకృష్ణ, శ్రీహరి, ఏసుపాక వెంకటేశ్వర్లు, తంబళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి



పాల్వంచ అర్బన్, మార్చి 16 - ప్రభాతవార్త:

అమరజీవి, ఆంధ్రప్రదేశ్ భాషా సంఘం రాష్ట్రాల నిర్మాణ దాత పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా హైస్కూల్ రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు చలువాది ప్రకాష్, టౌన్ అధ్యక్షుడు తాటికొండ సురేష్, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మీ, బ్యాంకు చారీ, దొడ్డా రవిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గూడెపు శ్రీనివాస్, మహంకాళి సాయి, గుబ్బ దుర్గ, పొన్నూరి శ్రీదేవి, రేపాక పద్మజ, జగదీష్, గాదంశెట్టి కుమార్, పెండ్యాల శేషు, నాంపల్లి వేణు, మానేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళన కమిటీ ఎన్నిక



పాల్వంచ, మార్చి 16 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో ఉన్న జీసీసీ ఆఫీస్ భవన్ ఎదురుగా ఉన్న కొమరం భీం విగ్రహ ప్రాంగణంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన కమిటీని ఎన్నుకున్నారు. మాదిగల ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షుడు కటుకూరి శేఖర్‌బాబు, ప్రధాన కార్యదర్శులు కటికల రంజిత్‌కుమార్, గంగపురి దుర్గాప్రసాద్, గద్దల రమేష్, కుంపటి శివ, ఇమ్మడి సామ్రాట్, జల్లి లక్ష్మణ్, మధుసూధన్, దాసరి అఖిల్, అలవాల సందీప్, ధర్మపురం సహదేవుడు, కిన్నెర లక్ష్మణన, మెరుగు అనిల్, కాసర్ల రాజు, సాంబశివరావు, కిన్నెర నవీన్, నారపోగు ముఖేష్, దారెల్లి మధు, శ్రీనివాస్, కాకటి సతీష్, బాబు, హుస్సేన్, శేషయ్య, మధు, వంశీ, రవీంద్రలను ఎన్నుకున్నారు.

# టెన్త్ పరీక్షలు వస్తున్నాయ్... తస్మాత్ జాగ్రత్త...!!

**రేపటి నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు**

**5నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

**పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు**

**పరీక్షకు హాజరుకానున్న 16,577 మంది విద్యార్థులు**

**96సెంటర్లు,96 సిట్టింగ్ స్క్వాడ్‌లు**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

ఖమ్మం,మార్చి15, ప్రభాతవార్త:

జిల్లాలో ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న 10వతరగతి పరీక్షలకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.ఎక్కడా ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ వి.పి,గౌతమ్ సారధ్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు.జిల్లా వ్యాప్తంగా 424 పాఠశాలల నుంచి 16,577 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 10,148 మంది అదే విధంగా ప్రైవేట్ పాఠశాల నుంచి 6,429 మంది విద్యార్థులు తమ భవితవ ్యం కోసం పరీక్షలకు హాజరుకానున్నారు.మొత్తం 96పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.96 మంది చీఫ్ సూపరిటెండెంట్లు మరో 97 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు,96 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను సిద్ధం చేశారు.నిమిషం నిబంధనలను ప్రభుత్వం తొలగించింది.5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి ఇచే ్చందుకు సర్కార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేసింది. ఈనెల 18 నుంచి మార్చి30వ తేది వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగనుంది.పరీక్షా పత్రాలు పకడ్బందీగా పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ ఎస్కార్ట్ సహాయంతో పరీక్ష కేంద్రాలకు తరలించనున్నారు.పరీక్ష జరిగే సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించారు. సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయనున్నారు.ఎక్కడా ఎటువంటి మాస్ కాఫీయింగ్ లేదా పేపర్ లీకేజి వంటి ఇతర ఘటనలు జరగకుండా క్షేత్రస్థాయి నుంచే పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు డిఈవో ఇ.సోమశేఖరశర్మ "ప్రభాతవార్త"కు తెలిపారు.మొదటి రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి ల్యాంగెజ్, 19న సెకండ్ ల్యాంగెజ్, 21న ఇంగ్లీషు, 23న మ్యాథ్స్, 26న సైన్స్ (పార్ట్-1 ఫిజికల్ సైన్స్),28న సైన్ ్స(పార్ట్-2 బయాలాజికల్ సైన్స్) 30న సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి.ఏప్రిల్ 1వ తేదిన అరబిక్,సంస్కృతి, ఒకేషనల్ అదే విధంగా 2వ తేదిన ఓఎస్ఎస్‌సి మెయిన్ లాంగేజ్ పేపర్-2 పరీక్షలు జరగనున్నాయని డిఈవో తెలిపారు.



పరీక్ష హాల్‌లోకి ఎలక్ట్రికల్ గడియారాలు, సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలకు అనుమతి లేదు. జంబ్లింగ్ పద్ధతిలో జరిగే పరీక్షకు ఎటువంటి ఆవాంతరాలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పరీక్ష ముగిసే సమయానికి అర్ధగంట ముందు అబ్జెటివ్ పేపర్‌ను విద్యార్థులకు ఇవ్వనున్నారు.పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయనున్నారు.విద్యార్థుల కదిలికలు ఇతరుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకునేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష సెంటర్లలో జామర్లు ఏర్పాటు చేసే అవకాశాలు లేకపోలేదు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించనున్నారు.జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ప్రతిష్టాత్మకంగా పరీక్షల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించారు.ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగియడంలో ఆయన తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. జిల్లాకు మంచిపేరు తీసుకువచ్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా కొనసాగనున్నాయి.

**పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తస్మాత్ జాగ్రత్త:**

పదవతరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో మొదటి అడుగ్గా భావించాలి.తన భవిష్యత్తుకు బంగారు బాటలు పడేది ఈ పరీక్షల నుంచే, విద్యా ్యర్థులు, వారి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించి పరీక్షలు సజావుగా వ్రాసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి.ఒకరోజు ముందుగానే పరీక్షాసెంటర్‌ను సందర్శించి పరీక్షా సెంటర్ నిర్ధారణ చేసుకోవాల్సి ఉంటుంది.ఒకే పేరుతో ఖమ్మంనగరంలో అనేక సెంటర్లు ఉంటాయి.వీధి పేరు సెంటర్ ఇతర లోకేషన్‌ను గమనంలో ఉంచుకొని ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రాన్ని సందర్శించడం వల్ల ఎటువంటి ఒత్తిడి ఉండదు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు ఒక గంట ముందే ఈ పరీక్షా కేంద్రానికి చేరుకోవడం మంచిది.ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది. ట్రాఫిక్ లేని ప్రాంతం నుంచి సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా ఉండాలి.గుగూల్ యాప్ ద్వారా కొందరు విద్యార్థులు పరీక్షా సెంటర్లకు చేరుకోవచ్చని అతి ఉత్సాహం ఉంటుంది.ఆ లోకేషన్ సక్రమంగా చూపించకపోతే భవిష్యత్తు అందకారం అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి వచ్చేలా ప్రిపేర్ అయ్యిరావాల్సి ఉంటుంది. అవసరమైతే పరీక్షలు ముగిసే వరకు అద్దె రూమ్‌లల్లో ఉండటం మంచిది. పరీక్షా కేంద్రానికి చేరుకునే సమయంలో ఏ వాహనంలో వసే ్త సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకుంటామో అంచనా వేసుకోవాలి. ఫ్రెండు వస్తాడు తన వాహనంలో ఎక్కించుకుని వెళ్తాడు అని ఇతరులపై ఆధారపడితే ఇబ్బందులు ఎదురవుతాయి.ప్రత్యామ్నాయ వాహనాలను చూసుకోవాలి. నేడు ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్ అధికంగా ఉండి ఆటో ఇతర వాహనాలు అందులో చిక్కుకుంటే పరీక్షకు హాజరైన కూడా అధికారులు అనుమతి నిరాకరిస్తారు.ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా కూడా పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారు. దీనిని సాగుగా చేసుకొని ఆలస్యంగా రావడం మంచిది కాదు. హాల్‌టికెట్, పెన్నులు,పెన్సిల్, రబ్బర్,చాక్‌మార్, ప్యాడ్ ఇతర ముఖ్యమైన వస్తువులన్నీ కూడా జాగ్రత్తగా తన వెంటే ఉంచుకోవడం మంచిది.మీ వద్ద ఉన్న హాల్‌టికెట్ చేజారిపోతే ఇబ్బందులు వస్తాయి. అందుకే అదే తరహాలో ఉన్న జిరాక్స్‌ను అదనంగా ఇంట్లో భద్రపర్చుకోవడం ఉత్తమం.విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లలను పరీక్ష సెంటర్లకు పంపించడం మొదలుకొని తిరిగి ఇంటికి చేరే వరకు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.పరీక్షల సమయంలో వచ్చే హాల్‌డేస్‌ల్లో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిది. రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర ప్రమాదాలకు గురికాకుండా పరీక్ష ముగిసే వరకు విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.విదా ్యర్థుల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## లోక్‌సభ ఎన్నికల వేళ విధేయులకు పదవులు

ఖమ్మం, ప్రభాతవార్త ప్రతినిధి:

లోక్‌సభ ఎన్నికల వేళ ఇరువురు కాంగ్రెస్ నేతలకు తీపికబురు ప్రకటన వెలువడింది.రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు నాయకులకు వేర్వురుగా కార్పొరేషన్ చైర్మన్‌లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.శనివారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ఒక వైపు విడుదల కావడం మరోవైపు కార్పొరేషన్ పదవుల పందేరాంకు శ్రీకారం చుట్టారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉన్న పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రరెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులకు అరుదైన అవకాశం దక్కింది.మంత్రి వ్యూహంతో పలు విధేయులకు కార్పొరేషన్ల గిరి రావడంలో కీలకపాత్ర వహించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బా ్యంక్ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుకు రాష్ట్రస్థాయి హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది.గత ఆసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు టిక్కెట్టు ఆశించి తన అభ్యర్థిత్వాన్ని వదులుకున్నా పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావుకు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు.గత ఏడాది జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో వీరివురు మంత్రి శ్రీనివాసరెడ్డి విజయానికి విశేష కృషి చేసిన ప్రతిఫలానికి ఈ పదవులు దక్కినట్లుగా భావిస్తున్నారు.

మొత్తం మీద రెండు కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొంగులేటి వర్గీయులకు దక్కడం విశేషం.ఇది ఇలా ఉండగా విజయబాబు,నాగేశ్వరావుకు చైర్మన్ పదవులు లభించడంతో శ్రీనివాసరెడ్డి అభిమానులు,కాంగ్రెస్ శ్రేణులు,నాయకులు కార్యకర్తలు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.

## పెద్దమ్మగుడి ఈవోగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్

పాల్వంచ రూరల్, మార్చి 16 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఈవోగా సుదర్శన్ బాధ్యతలు చేపట్టారు. దేవాదాయ శాఖ హైదరాబాద్ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం గ్రేడ్1



ఈవోగా విధులు నిర్వర్తిస్తుపన్న రజనికుమారి సెలవులో ఉన్నందున మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం ఈవో, జిల్లాలో గ్రేడ్ 2 ఈవోగా విధులు నిర్వహిసునతన్న సుదర్శన్‌ను నియమించడంతో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా దేవాలయంలో పూజలు జరిపిన అనంతరం అర్చకులు నూతన ఈవోకు ఆశీర్వచనం చేశారు



## విద్యారంగంలో హార్వెస్ట్ విశేష కృషి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఒత్తిడి లేని బాల్యానికి భరోసా హార్వెస్ట్ అభిమతం**

**కరస్పాండెంట్ రవిమారుత్**

ఖమ్మం విద్యావిభాగం, మార్చి16, ప్రభాతవార్త:

విద్యారంగంలో హార్వెస్ట్ విద్యాసంస్థలు విశేషమైన కృషి పట్టుదలతో చేస్తున్నాయని రాష్ట్ర రెవిన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.కరుణగిరిలోని హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ సర్జన్ డా.యలమంచలి రవీంద్రనాథ్,ప్రఖ్యాత కవి, సెమా ప్రెసిడెంట్ మువ్వా శ్రీనివాసరావు, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, హార్వెస్ట్ ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పెద్ద పెద్ద విద్యాసంస్థలు ఖమ్మంనగరంలోనే వుండటం వలన నగరానికి కొంత దూరంగా ఉన్న ప్రాంతాల విద్యార్ధినీ, విద్యార్థులు విద్యనభ్యసించేందుకు ప్రతిరోజు నగరానికి రావడం, ప్రయాణబారం ఎకు ్కవగా ఉందని ఈ క్రమంలో రూరల్ ప్రాంత విద్యాభివృద్ధికి కార్పొరేట్ స్కూల్స్‌ని ఏమాత్రం తగ్గకుండా ఈ ప్రాంతంలో స్ప్రింగ్ లీఫ్ విద్యాలయాన్ని ప్రారంభించడం శుభపరిణామన్నారు.ప్రముఖ సర్జన్ డా.యలమంచలి రవీంద్రనాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు.అనంతరం హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ ఒత్తిడి లేని విద్యను అందిస్తూ,బాల్యానికి భరోసాను అందించడమే హార్వెస్ట్ విద్యాసంస్థల అబిమతమని పాఠశాల విద్యలో అనేక మార్పులకు సమయం వచి ్చందని అన్నారు.రేపటి తరానికి కావాల్సిన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, విద్యార్థిని, విద్యార్థులు సమాయత్తం కావాలని ఉన్న అవకాశాలను అన్నింటిని వినియోగించుకొని, శ్రమకి,పరిశోధనకి సృజనాత్మకతకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పార్వతిరెడ్డి, ప్రితి చందన, యాకయ్య,అడ్మిన్ సరస్వతి, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కోసం ప్రత్యేక హమారీ వాణి

**ఎనేబుల్ ఇండియా రూపకల్పన**

**సంక్షేమశాఖ అధికారి రాంగోపాల్‌రెడ్డి**

కార్పొరేషన్, మార్చి16, ప్రభాతవార్త:-



దివ్యాంగుల కోసం ప్రత్యేక హమారీ వాణి పథకాన్ని ఎనేబుల్ ఇండియా రూపకల్పన చేసిందని ప్రత్యేకంగా రూపొందించిన ప్లాట్‌ఫామ్ హమారీ వాణి దివ్యాంగుల కోసం రూపొందించడం జరిగిందని ఎనేబుల్ ఇండియా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి రాంగోపాల్‌రెడ్డి,డిఐసి జిల్లా పారిశ్రామిక కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లికొండ అజయ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఖమ ్మం పట్టణ కేంద్రంలోని రోటరి క్లబ్ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా బెంగుళూరులో నమ్మవాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వివరించారు.గ్రామ స్థాయిలో దివ్యాంగులు వారికి తెలిసిన సమాచారాన్ని కావాల్సిన అవసరాలను ప్రత్యేక పధకాలను నైపుణ్యతను వెలికితీయాలన్నారు. ఇలాంటి కార్యక్రమం కేవలం మాములు ఫోన్ ద్వారా ఎలాంటి ఇంటర్నేట్, రిచార్జ్ లేకుండా ఉపయోగించడానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. అంచెలంచెలుగా హిందిలో హమారా వాణి, ఇంగ్లీషులో ఎనేబుల్ వాణి తమిళలంలో కూరెళ్ళ మధు, బెంగాల్‌లోని బంగ్లా భాషల్లో విస్తరింపచేసి ఇప్పటికే సుమారు 80వేల మంది సభ్యత్వాలను రికార్డు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని తెలుగు రాష్ట్రాల కొరకు హమారేవాణిని హిందిలలో ఉపయోగించుకోవచ్చని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగు భాషలో దివ్యాంగులకు ఉపయోగపడే విధంగా తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ప్రస్తుతం హిందిలోనే హమారే వాణిని ఉపయోగించుకునే వారు 9266344222 అనే నెంబర్ ద్వారా సమాచారాన్ని తెలుసుకునే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌డిఎస్ డైరెక్టర్ గడ్డం రాంబాబు, జిల్లా కో-ఆర్డినేటర్ మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# బిజేపి కుట్రలను ప్రజలు తెలుసుకోవాలి

**కవితను అరెస్టు చేసిన పద్ధతిని ఖండిస్తున్నాం**
**మెడ మీద కత్తి పెట్టి లొంగదీసుకునే ధోరణి ప్రమాదకరం**
**కాంగ్రెస్ ఇచ్చిపుచ్చుకునే ధోరణి కొనసాగించాలి**
**వామపక్షాలకు కొన్ని సీట్లు కేటాయించాలి**
**పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని**



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** అధికారం కోసంఅవలంబిస్తున్న బిజేపి కుట్రలను ఎన్నికల సందర్భంలో ప్రజలు అర్థం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.ఎన్నికల్లో లబ్దికోసం బిజేపి అనుసరిస్తున్న విధానాలను పరిశీలిస్తే ఆందోళన కలుగుతోందని ఆయన పేర్కొన్నారు.శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఖమ్మంలోని టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర తృతీయ మహాసభల్లో ముఖ్య అతిధిగా పాల్గొనేందుకు వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.బిజేపి మళ్లీ అధికారంలోకి రావడం కోసం సమాజంలో విభజన తీసుకువచ్చే అంశాలను తెరమీదకు బలంగా చేస్తుందన్నారు.ఎన్నికల ముందే హడావుడిగా అయోధ్యలో రామాలయం పూర్తి కాకముందే ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం చేశారని, ఉద్యోగాలు ఇవ్వలేదని ఎవరైనా అంటే రాముడికి గుడి కట్టించాంకదా అనే కొత్త వాదనను జనంలోకి తీసుకువచ్చారని సాంబశివరావు పేర్కొన్నారు.ఉద్యోగాలు ప్రయోజనాలు జనానికి అందించలేని కేంద్ర ప్రభుత్వం ఇంటింటికి తలంబ్రాలు పంపించి ఓట్లు అడుక్కుంటుందని ఆయన ఆరోపించారు.కేంద్ర ఏజెన్సీల ద్వారా ప్రతిపక్షంలో ఉన్న నాయకుల మెడపై ఈడి వంటి సంస్థల ద్వారా కత్తిపెట్టి లొంగదీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.లిక్కర్ కేసులో మనీ సిసోడియాను జైలుకు పంపి అనేక మందిని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కేజ్రీవాల్‌ను కూడా ఆరెస్టు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఆయన ఒక సందర్భంలో బిజేపికి లొంగిపోయారనే ప్రచారం జరిగిందని, ఇప్పుడు మళ్లీ ఆయన బయటికి రాగానే ఆయనను ఆరెస్టు చేస్తామని మెడమీద కత్తిపెట్టినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.బిజేపిలో ఉన్నటువంటి ఒక్క నాయకుడిపై కానీ కార్యకర్తపై కానీ ఈడీ కేసులు లేవన్నారు.సరే వారంతా నిజాయితీ పరులు అనుకున్నప్పటికి వేరే పార్టీలో ఉండి అనేక కుంభకోణాల్లో నేరారూపణలతో కేసులు ఎదుర్కొంటున్న వారు కూడా బిజేపిలో చేరగానే వారిపై ఉన్న కేసులు అన్నిమాయమైపోతున్నాయని గుర్తు చేశారు.బిజేపికి చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీలో చేరిన తర్వాత కూడా వారిపై కేసులు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎలక్ట్రోరల్ బాండ్స్ అంశం కూడా దేశవ్యాప్తంగా చర్చ అంశంగా మారిందన్నారు.ఆయా బాండ్స్ వివరాలను వెల్లడించాలని ఎస్‌బిఐని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికి బిజేపి అండతో బ్యాంకు పూర్తిస్థాయిలో వివరాలను బయటకి ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.విపక్ష పార్టీలకు సంబంధించిన బాండ్స్ వివరాలు బయటకు వచ్చినప్పటికీ, బిజేపికి సంబంధించిన బాండ్స్ వివరాలు బయటికి అధికారికంగా రాలేదని, అవేవో మామూలు లెక్కలు చెబుతున్నారు తప్ప స్పష్టంగా వివరాలు బయటపెట్టలేదని అన్నారు.

**- ఎన్నికల ముందు సిఏఏపై చర్చ-**

ముస్లిం మైనార్టీలకు ఇబ్బందికరంగా మారుతుందని ప్రచారంలో ఉన్న సిఏఏ చట్టాన్ని నూరు శాతం అమలు చేస్తామంటూ ఎన్నికల ముందు అమిత్‌షా లాంటి వారు అంటున్నారని దీని ద్వారా కొన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో లబ్దిపొందటమే బిజేపి లక్ష్యమని ఆయన అన్నారు.ఖమ్మం జిల్లాలో బిజేపి లబ్దిపొందాలని వ్యూహంతో కొందరిని బేరసారాలతో లాగేందుకు ప్రయత్నాలు చేస్తోందని,ఇప్పటికే ఒకరిద్దరినీ లాగిందని, అయినప్పటికి కమ్యూనిస్టుల ప్రభావం కలిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిజేపి పప్పులు ఉడకవని సాంబశివరావు స్పష్టం చేశారు.

**-కాంగ్రెస్ ఇచ్చి పుచ్చుకునే ధోరణి కొనసాగించాలి-**

బిజేపి అడ్డగోలు విధానాలతో ఎన్నికలకి వెళ్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వామపక్షాల విషయంలో ఇచ్చిపుచ్చుకునే ధోరణిని కొనసాగించాలని కూనంనేని సాంబశివరావు సూచించారు.రెండు పార్టీలకు రెండు సీట్లు ఇవ్వడం వల్ల కాంగ్రెస్ జరిగే భారీ నష్టం ఏమి ఉండదని దీని ప్రభావంతో మిగిలిన రాష్ట్రాల్లో మిగిలిన ప్రాంత అనుకూల ఓటు కాంగ్రెస్‌కు పడుతుందని అది అంతిమంగా కాంగ్రెస్‌కు ప్రయోజనం చేకూర్చుతుందని ఆయన పేర్కొన్నారు.ఈనెల 21న తమ పార్టీ రాష్ట్ర కమిటి సమావేశంలో కాంగ్రెస్ ఎక్కడైనా సీట్లు కేటాయిస్తుందా లేదా అనే దానిపై చర్చించి అవసరమైతే కొన్ని చోట్ల తమ పార్టీ పోటిచేసే నిర్ణయం కూడా తీసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు.తాము రాష్ట్ర వ్యాప్తంగా ఐదు స్థానాలు కోరుతున్నామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.కాంగ్రెస్ వంద రోజుల పరిపాలనపై అభిప్రాయం అడగగా వందరోజుల పాలనకు తాను 80మార్కులు వేస్తానని అన్నారు.గ్యారెంటీల అమలుతో సహ ప్రజలకు స్వేచ్ఛాయుత పాలన కాంగ్రెస్ అందిస్తోందని చెప్పారు.విపక్షపార్టీగా ఉన్న తమ అభిప్రాయాలను కూడా తీసుకొని ప్రజలకు మరింత మేలు చేసే విధంగా పాలన సాగిస్తే నూరుశాతం మార్కులు వస్తాయని ఆయన పేర్కొన్నారు.

**-కవితను అరెస్టు చేసిన పద్ధతిని ఖండిస్తున్నాం-**

లిక్కర్ స్కాం పేరుతో కల్వకుంట్ల కవితను ఈడి ఆరెస్టు చేసిన పద్ధతిని తమ పార్టీ ఖండిస్తోందని సాంబశివరావు చెప్పారు.ఈ కేసుపై అనేక నెలలుగా హెచ్చరిస్తూ చెబుతూ సరిగ్గా ఎన్నికల నోటిఫికేషన్ రేపు వస్తుంది అనగా ఆరెస్టు చేయడం వల్ల అనేక అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు.ఈ ఆరెస్టుపై బిజేపి, బిఆర్ఎస్ రెండు కలిసి ఉన్నాయని వాదన నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలా చేశారనే వాదన కూడా వినిపిస్తోందని,గతంలో టిఆర్ఎస్ బిజేపితో స్నేహంగా ఉన్న మాట నిజమేనని అయితే ఈ ఆరెస్టు మాత్రం టిఆర్ఎస్ అబాసిపాలు చేసి మిగిలిన వారిని భయభ్రాంతులకు గురిచేసి బిజేపి లబ్దిపొందటానికి చేస్తుందని వాదన కూడా బలంగానే వినిపిస్తుందని సాంబశివరావు పేర్కొన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆలోచించి సానుకూల నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలని ఆయన సూచించారు.పాత్రికేయుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం టౌన్




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**



## ఉత్సాహపరిచిన ప్రాచీన క్రీడలు

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి16, ప్రభాతవార్త:-** అలనాటి కాలంలో ఆడిన ఆటలు బుద్ధి వికాసానికి,చతురతకు శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడేవి.ప్రాచీన ఆటలలో శాస్త్రీయ దృక్పథం, బుద్ధిబలం, శరీరదృఢత్వం కనిపిస్తాయి.అంతరించిపోతున్న ప్రాచీన క్రీడల పట్ల పాఠ్యపుస్తకాలకు అనుకూలంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించుటకు నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో ప్రాచీన క్రీడల మహోత్సవాన్ని నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. దాడి,అష్టాచమ్మా, తొక్కుడు బిళ్ళ,వాన గుంటలు అచ్చన గిల్లలు, ఉయ్యాల ఊగటం, బొంగరాలు, గోలీలాట ఇలాంటి సాంప్రదాయ క్రీడలను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆడారని తెలిపారు. తెలుగు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాల నేపధ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.డి.అబాద్ అలీ, తెలుగు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చట్టబద్ధతతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**కార్పొరేషన్,మార్చి16, ప్రభాతవార్త:-** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని మంత్రి మండలిలో తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు సిద్దం శెట్టి శ్రీకాంత్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి కో-కన్వీనర్ వెల్లంపల్లి వెంకట సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రకటించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి చట్టాన్ని తేవాలని వారు కోరారు.రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్యుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేసి సమగ్ర చట్టం ద్వారా తగిన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. రాజకీయాల కోసం కాకుండా ప్రజల కోసం మానవీయ కోణంలో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రవర్ణ వెలమ కులంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి విద్యా,ఉపాధి కోసం వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కూడా వారు ఆ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జె.యన్.టి.యు ఫలితాలలో యస్.బి.ఐ.టి ప్రభంజనం

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి16, ప్రభాతవార్త:-** జె.యన్.టి.యు ఇటీవల విడుదల చేసిన మొదటి సంవత్సరం ఫలితాలలో స్థానిక యస్.బి.ఐ.టి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.యూనివర్సిటీ స్థాయిలో తమ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించడం తమకు గర్వకారణం అని వారు అభిప్రాయ పడ్డారు. ఖమ్మంజిల్లాలోనే తమ విద్యార్థులు 9.50 యస్.జి.పి.ఏతో అగ్రగామిగా నిలిచారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. సి.యస్.ఈ తో పాటుగా



ఈ.సి.ఈ, సి.యస్.యమ్,సి.యస్.డి. విభాగాలలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించారని వారు తెలిపారు. ప్రతిభ కనబరచిన వారిలో సి.యస్.యమ్ నుండి యం.హారిణి 9.50 సి.హెచ్.కళ్యాణి9.35,పి.స్వాతి, టి.నాగత్రిశూలాచారి9.05తో ముందుడగా, సి.యస్.ఈ నుండి ఆర్.సౌజన్య 9.25 ఏ.యామిని, జి.లోహిత రెడి, కె.బార్గవి సత్యశ్రీ, యస్.కె.అర్షద్ 9.05 సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రామ్‌కుమార్ తెలిపారు. ఇంకా ఎందరో విద్యార్థులు అద్భుత ప్రతిబను కనబరిచారని వారు తెలిపారు.ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా తాము జిల్లాలో అగ్రగామిగా నిలిచామని ఇది తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు అభిప్రా యపడ్డారు. కార్యక్రమంలో కళాశాల వైస్.ప్రిన్సిపల్ డా.కె. అమిత్ బింధాజ్, అకడ మిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివ ప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా. యస్.శ్రీనివాసరావు,హెచ్.ఒ.డిలు పాల్గొన్నారు.

## సంకల్ప సిద్ధే విజయాలకు కేంద్ర బిందువు

**వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి వెంకటరమణ**

**ఖమ్మం విద్యావిభాగం,మార్చి 16, ప్రభాతవార్త:-** సమస్త విజయాలకు మూల కేంద్రకం లక్ష్యాన్ని సంకల్పించుకోవటం అని ప్రముఖ కవి,రచయిత,వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ స్పష్టం చేశారు.శనివారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి అధ్యక్షతన పదవతరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి వెంకటరమణ పాల్గొన్నారు.విజేతల ప్రస్థానమంతా ఒక అడుగుతోనే ప్రారంభమవుతుందని మనస్సు ఆడించే ఆటలను నియంత్రించుకోవటం వల్లే సాధ్యమైందని అన్నారు.చదువుకోసం జరిగే ఈ పరీక్షలన్నీ పై చదువుల కోసమేనని, జీవితంలో గెలవాలంటే ఖచ్చితమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించటం కోసం చేసే ప్రయాణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోందు,సత్యనారాయణ, కిషోర్, శ్రీనివాసాచారి, రవి, మహిళా సంఘ బాధ్యులు నాగసులోచన తదితరులు పాల్గొన్నారు.




**మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం**

# న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైంది

**-మణుగూరు కోర్టులో న్యాయ లైబ్రరీ ప్రారంభించిన జిల్లా జడ్జి వసంత్‌పాటిల్**



*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :* న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, భారత రాజ్యాంగానిక్కి కట్టుబడి న్యాయవాదులు తమ వృత్తిలో రాణించాలని జిల్లా జడ్జి వసంత్‌పాటిల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయలైబ్రరీ ప్రారంభించారు. అనంతరం కోర్టు ఆవరణలో జరిగిన మెగా లోక్ అదాలత్‌లో పాల్గొని మాట్లాడారు. న్యాయవాద వృత్తిలో చట్టాలపై అవగాహన, ఎప్పటికప్పుడు మారుతున్న సమాజిక పరిస్థితిలకు అనుగుణంగా న్యాయవాదులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. తొలుత జిల్లా జడ్జిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు, తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు రమేష్‌కుమార్, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, సెక్రటరీ రవి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

**మెగాలోక్ అదాలత్...**

మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం మెగాలోక్ అదాలత్ నిర్వహించారు. ఈ మెగాలోక్ అదాలత్‌లో జిల్లా జడ్జి వసంత్‌పాటిల్ పాల్గొన్నారు. లోక్ అదాలత్‌లో 1199 కేసులు పరిష్కారం అయ్యాయి. ఇందులో పెట్టి కేసులు 1068, చెక్‌బౌన్స్ కేసులు 2, మనోవర్తి కేసులు 4, గృహహింస కేసులు 3, రాజీపడ్డ కేసులు 17తోపాటు మిగితా కేసులు ఉన్నాయి. ఈ లోక్ అదాలత్ ద్వారా జరిమాన రూపంలో 2 లక్షల 20 వేల 30 రూపాయలు విధించడం జరిగింది. నేరం అంగీకరించి జరిమాన చెల్లించిన కేసులు 79 ఉన్నట్లు తెలిపారు.

## అత్యధిక మెజార్టీతో బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

**-బీజేపీ రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :*



ప్రతి ఒక్కరూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతిలు అన్నారు. శనివారం మణుగూరు పట్టణంలో బీజేపీ మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని మండలాల్లో మండల, బూత్ కమిటీలు పటిష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పొడియం బాలరాజు, బిజ్జం శ్రీనివాసరెడ్డి, ముత్యాల వెంకటేశ్వరరావు, శ్రీరాంచంద్రయ్య, చిర్ర సరస్వతి, ఈసాల వెంకటేశ్వర్లు, లింగంపల్లి రమేష్, బీరా రమేష్, కుంజా రామకృష్ణ, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనితకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు శుక్రవారం రాత్రి దిశా మణుగూరు మండల అధ్యక్షురాలు ఉప్పాడి అనితను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సన్మానించారు. ఉప్పాడ అనిత మణుగూరు మండల దిశా అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా ఉపాధ్యక్షులు గుగులోతు కవిత, సెక్రటరీ గోగినేని వరలక్ష్మీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కవిత అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :* ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కవిత అరెస్టు బీజేపీ, కాంగ్రెస్ కుట్ర అని అన్నారు. అక్రమంగా కవితను అరెస్టు చేశారని అన్నారు. తమ పార్టీకి పోరాటాలు కొత్తేమి కాదని పుట్టిందే ఉద్యమంలో అని అన్నారు. మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను ప్రోత్సహించాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :*



ప్రతి ఒక్కరూ క్రీడాకారులను ప్రోత్సహించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు ఇటీవల తైక్వాండో అసోసియేషన్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీ, ఏపీ 13వ ఓపెన్ తైక్వాండో, కరాటే, కుంపు చాంఫియన్ షిప్ 2024లో మణుగూరు శావోలిన్ కుంపు అకాడమీ వారు పలు పథకాలు సాధించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, యువత క్రీడా రంగంలో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, శ్వేతన్, అబ్దుల్లా, కుంపు మాస్టర్ రఫిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



నూతనంగా చేపట్టనున్న చెక్ డ్యామ్ నిర్మాణానికి పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం భూమి పూజ చేశారు. కరకగూడెం మండలం కన్నాయిగూడెం పంచాయితీలోని పెద్దవాగుకు రూ.16 కోట్ల నిధులతో చెక్ డ్యామ్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సాగునీటి వనరులను వినియోగించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రైతులకు సాగునీటిని అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవా సమితి, వైద్య ఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని పద్మగూడెం గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. సింగరేణి వైద్య డాక్టర్ రవికుమార్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సాధారణ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సౌందర్యవతి, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :*



మణుగూరు మండల రెడ్డి సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం మణుగూరు పట్టణంలోని రాజుపేట గ్రామానికి చెందిన గోగిరెడ్డి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో దశదిన కర్మలకు మృతిరాలి కుటుంబ సభ్యులకు 50 కేజీలు బియ్యం, రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, ఆలేటి అశోక్ రెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డిఆదిరెడ్డి, గోగిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## టాలెంట్ చర్చిలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16 :*



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీచైతన్య పాఠశాలలోని ఇంటర్నేషనల్ టాలెంట్ చర్చి ఒలంపియాడ్ లెవల్ 2 నిర్వహించారు. ఇందులో మణుగూరు శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు 397 బహుమతులు లభించాయని శనివారం పాఠశాల హెచ్‌ఎం సాయికృష్ణప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డీన్ సి నరేష్, బ్యాచ్ ఇంచార్జి భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# కల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి నిర్లక్ష్యం

- కల్లూరులో పది సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ వేలం నిల్
- తల్లాడ ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ వేలం
- కల్లూరు పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న డిఎల్‌పిఓ





**కల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త**

కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి వాసిరెడ్డి ప్రభాకరరావు నిర్లక్ష్యం, తల్లాడ పంచాయితీ అధికారి అత్యుత్సాహంతో తల్లాడ మేజర్ పంచాయితీలోని షాపింగ్ కాంప్లెక్స్ వేలం ప్రశాంతంగా జరిగింది. గ్రామ పంచాయితీల్లో షాపింగ్ కాంప్లెక్స్ వేలం సాధారణంగా మార్చి నెలలో వేలం వేయడం ఆనవాయితీగా వస్తుంది. కల్లూరు సబ్ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించాక ప్రభాకరరావు కల్లూరు గ్రామ పంచాయితీ కాంప్లెక్స్‌లో దాదాపు 50 రూమ్‌లు ఉండగా గత పది సంవత్సరాల నుండి అక్కడ గదులు వేలం వేయకుండా తల్లాడలో 14 రూమ్‌లు మాత్రమే ఉండగా ప్రతి సంవత్సరం వేలం వేయిస్తూ శునకానందం పొందుతున్నారు. కల్లూరు గ్రామపంచాయితీలో దాదాపు లక్షల రూపాయలు పంచాయితీకి వచ్చే ఆదాయాన్ని ప్రభాకరరావు గండి కొడుతూ ఈ మే నెలల్లోనే పదవీ విరమణ చేయనుండగా దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకునే విధంగా లక్షల రూపాయలు అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు నిబంధనలు పాటించకుండా ఆయన స్వంత ఎజెండాతో ముందుకు సాగటం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కల్లూరులో 50 గదులుండగా అక్కడ వేలం నిర్వహించకుండా తల్లాడలోనే నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు మూడు సంవత్సరాల వరకు పనిచేసి బదిలీ కావాల్సి ఉన్న వారి అవసరాల కోసం నాయకుల అడుగులకు మడుగులెత్తి వారు బదిలీలు కాకుండా విధులు నిర్వర్తిస్తుండగా గ్రామపంచాయితీ కాంప్లెక్స్‌లకు మాత్రం ప్రతి సంవత్సరం వేలం వేయకపోతే ఉద్యోగాలు పోతాయని వ్యాఖ్యానిస్తున్నారంటే వారి పనితీరుకు అద్దం పడుతోంది. వేలం వస్తే లక్షల రూపాయలు గ్రామపంచాయితీకి వచ్చే ఆదాయానికి గండికొడుతూ స్వంత లాభాల కోసం వ్యవహరించే ఈ అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకరరావుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్దమవుతున్నారు. తల్లాడలో ఎంపిడిఓ ఎన్. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, కార్యదర్శి గోరింట్ల మహేష్, సిబ్బంది వేలాద్రి, నాయకులు రఘుపతిరెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, దూపాటి భద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ నాయక్‌ను సత్కరించిన భట్టు నాగేశ్వరరావు

**కామేపల్లి,మార్చి 16, ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ మాజీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ పదవీ బాధ్యతలను స్వీకరించి ఢిల్లీ నుండి హైదరాబాద్ చేరుకున్న సందర్భంలో రాజీవ్‌గాంధీ విమానాశ్రయమంలో శనివారం స్వాగతం పలుకుతూ శాలువాతో పూలమాలతో గిరిజన మోర్చా రాష్ట్ర స్పోక్ పర్సన్ మెడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జ్ భట్టు నాగేశ్వరరావు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.... గిరిజన ముద్దుబిడ్డ జాతీయస్థాయిలో పదవి బాధ్యతలు చేపట్టడం పట్ల యావత్ గిరిజన జాతి హర్షం తెలియజేయడం విశేషమన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాకి



తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డికి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకె అరుణకి రాజ్యసభ సభ్యులు డా॥ లక్ష్మణ్‌కి మాజీ మంత్రి తెలంగాణ ఉద్యమ నాయకులు ఈటెల రాజేందర్‌కి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరిజన నాయకులు మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్‌కి మాజీ పార్లమెంట్ సభ్యులు చాడ సురేష్‌రెడ్డికి పార్టీ పెద్దలందరు ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా భారతదేశంలో నివసించే 14కోట్ల బంజరాలు మాట్లాడే బంజారా భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లక్ష చేర్చేందుకు కృషి చేసి చరిత్రలో నిలిచే విధంగా సహకరించాలని విన్నవించారు. అలాగే గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టక్ష కళ్యాణ్‌నాయక్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులను చైతన్యపరుస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో తండాలలో అవగాహనాలను కల్పిస్తూ ఔరా ఎక్ భార్ మెడీకా సర్కార్ నినాదంతో ముందుకు సాగుతూ నరేంద్రమోడీని ముచ్చటగా 3వ సారి భారతదేశ ప్రధానమంత్రిగా చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు.

# యువత అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి చెందాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, మార్చి 16, ప్రభాతవార్త**

అన్ని రంగాల్లో తమ ప్రతిభ పాటవాలను చూపుతూ రాణించాలని స్వయం ఉపాధి కల్పనకు నిరంతరం పోటీ పడుతూ అభివృద్ధి సాధించాలని శాసన సభ్యులు పాయం వెంకటేశ్వ ర్లు పిలుపునిచ్చారు. శనివార గడ్డంపల్లి గ్రామంలో గోగు వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన మెడికల్ షాప్‌ను ప్రారంభించారు. నేటి యువత



ఉద్యోగావకాశాల కోసం ఎదురు చూడ కుం డా స్వయం ఉపాధి దిశగా అడుగుల వేసి మరో పదిమందికి ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. ఈ దిశగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసి యువతకు తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కోర్సా ఆనంద్, మాజీ సర్పంచ్ కళ్యాణి, నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాంబయ్య, తోలం అర్జున్, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### రాజీనే రాజమార్గం : న్యాయమూర్తి కీర్తి చంద్రికారెడ్డి



**ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త16:**

కక్షిదారులు రాజీ మర్గాన్ని ఎంచుకోని సత్వర న్యాయం పొందేకు సుప్రిం కోర్టు లోక్ ఆదాలత్ వంటి మహతరమై కార్యక్రమాన్ని చేపట్టిందనిఇల్లందు కోర్టు న్యాయముర్తి కీర్తి చంద్రికారెడ్డి తెలిపారు. శనివారం ఇల్లందు కోర్టు అవరణంలో నిర్వహించిన లోక్ ఆదాలత్ కార్యక్రమాన్ని నర్విహించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ, క్షణికావేశంలో చేసిన తప్పుకులకు జైలుకు వెళ్ళి శిక్షణు అనుభవించి, కోర్డు చూట్టు తిరుగుతు కాలం వృద్ధా చేసుకోకుండారాజీమార్గాన్ని ఎంచుకోని కేసుల నుంచు ఉపసమనం కలిగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియోషన్ అధ్యక్షుడు మామిడి సత్యప్రకాష్, సత్యనారయణ, రవికుమార్, ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తీక్, రచిత, సీనియర్ న్యాయవాదులు మల్లికార్జున్, ప్రభాకర్, దంతా ఆనంద్, నారయణ, గోపినాథ్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

### రాములుకు నివాళిలర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు



**ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త16:**

ఆనారోగ్యంతో మృతిచెందిన కోవ్వాకుల రాములు మృతదేశాన్ని ఎమ్మార్పిఎస్ నాయకులు సందర్శించి నివాళిలర్పించారు. 19వ వార్డుకు చెందిన రాములు ఆనారోగ్యంతొ బాధపడుతు మృతిచెందటం బాధాకరమన్నారు. వార్డు సమస్యల పరిష్కారం, కుల సమస్యలు, కుటుంబ సమస్యలనుపరిష్కరించటంలో అయన చూపించచిన చోరవ వెలకట్టలేనిదన్నారు. మాల దాసరి కులానికి పెద్దమనిషిగా ఉన్న అయన మృతి అ కులానికితీరని లోటు అన్నారు. నివాళిలర్పించిన వారిలో మేకల శ్యామ్, మేకల రమేష్, ఆదూరి రవి, బోశాల దుర్గారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కమ్మ కార్పొరేషన్‌కు జీవో మంజూరు పట్ల రాయల హర్షం

**కామేపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :**

కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల కామేపల్లి కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య శనివారం హర్షం వ్యక్తం చేశారు. అందుకు ప్రత్యేక చొరవ చూపి తక్షణమే ఉత్తర్వులను జారీ చేయించినందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసి 243గంటలు గడవక ముందే కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేయటం భట్టి విక్రమార్కతోనే సాధ్యమైందని అన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ్



అన్నపురెడ్డిపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)
పోషన్ పక్వాడ్‌లో భాగంగా శనివారం మండల పరిధిలోని మర్రిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలోగర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గంగాజలం పౌష్టికాహారం ఆవశ్యకత, ముర్రుపాల ప్రాధాన్యతలపై తల్లులకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, గర్భిణీలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జారే



అన్నపురెడ్డిపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)
స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.మొదట మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం పెంట్లం గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప, కామరాతిదేవిల విగ్రహ ప్రతిష్ఠమహోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ నుండి భీమునిగూడెం గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం కట్టుగూడెం గ్రామంలో పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా మసీదులో ఏర్పాటు చేసినఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. చివరగా ఎర్రగుంట గ్రామంలో యువజన నాయకుడు వేముల నరేష్ ఇంటిలోఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొని కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కవిత అక్రమ అరెస్టుకు ఖండన



అశ్వారావుపేట రూరల్, మార్చి 16 (ప్రభాతవార్త):
ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టులను ఖండిస్తూ శుక్రవారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో బిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం జరిపారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశానుసారం రింగ్‌రోడ్ సెంటర్‌లో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యర్ధులను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనలేని పిరికితనంతో తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజెపి ప్రభుత్వం కెసిఆర్‌ను లక్ష్యంగా చేసుకొని రాజకీయంగా ఇరుకున పెట్టాలనే ఉద్దేశ్యంతో కవితను అరెస్టు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, నారం రాజశేఖర్, సాధు జ్యోత్స్నబాయి పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 16 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, శీమకుర్తి శ్రీనివాసరావు, జల్లిపల్లి లోకేనాద్ గుప్త, జల్లిపల్లి దేవరాజ్, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, కంచర్ల రామారావు, శీమకుర్తి బాలకృష్ణ, బాలగంగాధర్, సుమాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాలాజి బ్రహ్మోత్సవ గోడ పత్రికల ఆవిష్కరణ



అన్నపురెడ్డిపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)
మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో మార్చి 23 నుండి 28 వరకుజరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికను స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ నూతన జాతర కమిటీసభ్యులతో కలిసి శనివారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి గ్రామాన్నిపర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయటమే తన లక్ష్యమని, బాలాజీ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని,భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి, కమిటీ వారికి సూచించారు. అనంతరం హరిహర క్షేత్రం జాతర కమిటీ చైర్మన్ వనమా గాంధీ మాట్లాడుతూ 6 రోజుల పాటు జరుగనున్న ఈ బ్రహ్మోత్సవాలనుశ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాసనములతో శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్త ముగా, ద్రవిడ ప్రబంధ వేదపురాణాది పారాయణాదులతో నిర్వహించటం జరుగుతుందని, 25 వ తేదీన స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరగనుందని, ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నామని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ, గ్రామస్తులు పర్సా వెంకటేశ్వరరావు, బోడా పద్మ, బాణోత్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



అన్నపురెడ్డిపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)
అమరజీవి పొట్టి శ్రీరాములు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనలోప్రాణాలను సైతం లెక్క చేయకుండా 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష ద్వారా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆర్యవైశ్యుడైన పొట్టి శ్రీరాములుకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు, గ్రామ పెద్దలు వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, వనమా శ్రీనివాసరావు, శేషగిరి, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై గా చంద్రశేఖర్

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)



మండల సబ్‌ఇన్స్పెక్టర్‌గా చావల చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు రాజకీయ నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమస్యలు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. మండలంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.






## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## విద్యార్థుకు నోటు పుస్తకాలు పంపిణి



దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,16,
మండలంలోని దురదపాడు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్ళు,మరియు బిస్కెట్ ప్యాకెట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరావు మనువడు హితేష్ యుక్తా పౌండేషన్ అద్వర్యంలో పంపిణి చేశారు.హితేష్‌ను పాఠశాల ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసాని నాగప్రసాద్,కె.వి.సత్యనారాయణ,యర్ర వసంతరావు, మన్యం. అప్పారావు తదితరులు పాల్గోన్నారు.

## ఖబ్రస్తాన్ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,16,
ఖబ్రస్తాన్ ప్రహరిగోడ నిర్మాణానికి శనివారం మసిద్ కమిటి అద్యక్షుడు షేక్ దస్తగిరి,కాంగ్రెస్ నాయకులు చినశెట్టి యుగంధర్,వగదల రాంబాబు,మైనర్టి నాయకులు ఎండి వలిపాషా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రహరి గోడ నిర్మణానికి నిధులు మంజూరు చేసిన అశ్వరావు పేట శాసన సభ్యులు జారే ఆదినారాయణకు మసిద్ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్బుల్ గౌస్,షేక్ షబ్బీర్,మసిద్ ఇమామ్ ఫయాజ్,సర్దార్,రహం పాల్గోన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం



అన్నపురెడ్డిపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)
మార్చి 18 నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లుమండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ తెలియ జేశారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపిడిఓ అన్నపూర్ణలతో కలిసి పరిశీలించారు. మండల వ్యాప్తంగా 249 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని, ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరిగే ఈ పరీక్షలనుఇద్దరు సూపరింటెండెంట్స్, ఇద్దరు డిపార్ట్‌మెంట్ అధికారులు, 16 మంది ఇన్విజిలేటర్లు,ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్స్‌తో పర్యవేక్షించనున్నట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్, త్రాగునీటితోపాటు ప్రథమచికిత్సా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయటం జరిగిందని, పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఐదు హామీల అమలు



పినపాక, మార్చి 16, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే 100 రోజుల్లో ఇచ్చిన ఐదు హామీలు నెరవేర్చడం జరిగిందని, ఆ పార్టీ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో శనివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి నియంత కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆశలను ఆవిరి చేసిందని విమర్శించారు. ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితి ఐదు నుంచి పది లక్షలకు పెంచారని, మహాలక్ష్మి పథకంలో భాగంగానే 500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలవుతోందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ వినియోగానికి జీరో బిల్లులు జారీ చేయడమే కాక ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 22,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు, మహిళల పేరుతో మంజూరు చేశారన్నారు. అర్హులైన నిరుపేదలకు సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందుతుందని, సొంత జాగా లేని నిరుపేదలకు సైతం ప్రభుత్వమే స్థలంతో పాటు ఆర్థికసాయం అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పినపాక మండలంలో ఇప్పటికే సిసి రోడ్లు, బిటి రోడ్లు, కల్వర్టులు, చెక్‌డ్యాంల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాక పనులు సైతం పూర్తవుతున్నాయని తెలిపారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు బషీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, మద్దెల సమ్మయ్య, వారే శంకర్, బండారి సాంబయ్య, గొంది పూర్ణచందర్‌రావు, పడిగ వీర్రాజు, కొందేరు సంపత్, తనిరాము, కిరణ్‌కుమార్, కృష్ణ, ఉడుముల రవీందర్ రెడ్డి, రాములు, అర్జున్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా..చందా లింగయ్య

కరకగూడెం,ప్రభాతవార్త:



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిష్టాత్మ కమైన మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఆదివాసీ జేఏసి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు చందా లింగయ్యదొర పోటీలో ఉంటున్నట్లు ఆదివాసీ జేఏసీ ఏక గ్రీవంగా తీర్మానించింది. చందా లింగయ్య మాట్లాడుతూ..తనపై అభిమానంతో తనను నమ్మి ఆదివాసీ జేఏసి తనకు అవకాశం ఇస్తున్నందుకు జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అన్ని రాజకీయ పార్టీలు అమాయక ఆదివాసీలను ఓటు బ్యాంకు రాజకీయలకు వాడుకుంటున్నాయని 1974 లో కలెక్టర్ ఉద్యోగం వచ్చినా ఏజెన్సీ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఆనాడు ఇందిరాగాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా అన్నారు.కాంగ్రెస్‌లో చేరాక తనకు వస్తున్న ప్రజాదరణను చూసి కొందరు ఓర్వలేక తనపై కుట్రతో గిరిజనేతరులకు వ్యతిరేకిగా ప్రచారం చేసారని అన్నారు.ఎన్నోఏళ్లుగా గిరిజనులు, గిరిజనేతరులు అందరు కలిసి మెలిసి ఉంటున్నారని నావల్ల ఏ ఒక్కరికి అన్యాయం జరగలేదని,పార్లమెంటు ఎన్నికల్లో ఆదివాసీ జేఏసి సహకారంతో మహబూబాబాద్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని అన్ని వర్గాలవారు తనను ఆశీర్వదించి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు మద్దతు పెరుగుతుందని ఆదరించి గెలిపిస్తే అన్నివర్గాలకు న్యాయం చేస్తానని శ్రీసమ్మక్క,సాక్షిగా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసి చైర్మెన్ వట్టం ఉపేందర్,తుడం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు రమణాల లక్ష్మయ్య,మంచ రామ కృష్ణ ఆదివాసీ సమన్వయ కర్త పాయం సత్యనారాయణ, జిపిస్సి రాష్ట్ర అధ్యక్షులు,ఆదివాసీ పొలిటికల్ జేఏసి చైర్మెన్ కొర్స సీతారాములు,మాజీ డిపిస్సి వర్స శ్రీను తుడుందెబ్బ అధ్యక్షులు,గొగ్గల రామకృష్ణ అభ్యుదయ సంఘం జిల్లా కార్యదర్శి,మెట్ల పాపయ్య,జార బిక్షం,చందా బిక్షపతి,తుడుందెబ్బ నాయకులు బుర్కా యాదగిరి,చింత కృష్ణ మల్లె రాంబాబు,వట్టం జనార్ధన్,చందా మహేష్,సువర్ణపాక వెంకటరత్నం పాల్గొన్నారు, ..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

కారేపల్లి,మార్చి 16, ప్రభాతవార్త :

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీ ఆలియాతండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రమేష్ నాయక్ కుమార్తె కళ్యాణి, సునీల్‌కుమార్‌ల పెళ్ళికి శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు జరప్లాథోని, కాంగ్రెస్ పార్టీ గుగులోత్ భగవాన్ దాస్ నాయక్, గుగులోతు వీరన్న, గురవమ్మ దంపతులు, భూక్యా బాలు, పిల్లలమర్రి లక్ష్మణ్, తేజావత్ రఘు, పొక్కిలి శ్రీను, సన్నీ, లావుడ్యా దాంప్ల పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

కారేపల్లి,మార్చి 16, ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. మండల పరిధిలోని పోలంపల్లి రామానికి చెందిన ధరావత్ రమేష్ కూతురి వివాహ వేడుకలలో నూతన జంటను ఆశీర్వదించి గిద్దవారిగూడెంకు చెందిన ఆర్మీలో పనిచేస్తున్న కల్తీ అరుణ్, పుష్పలతల కుమారుడికి అన్న ప్రసన్న వేడుక హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మాజీ ఆదర్శ రైతు పాలిక లింగయ్య తండ్రి పాలిక ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం దశదిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర టెంపుల్ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, నాయకులు భాష, బుజ్జి, ఉపేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐలయ్యకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కారేపల్లి,మార్చి 16, ప్రభాతవార్త :

కారేపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలిక లింగయ్య తండ్రి పాలిక ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కారేపల్లిలో జరిగిన ఐలయ్య పెద్దకర్మకు కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎస్సీ సెల్ నాయకులు మేదరి వీరప్రతాప్ (టోనీ), సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్టీ సెల్ నాయకులు వాంకుడోత్ గోపాల్, సీనియర్ నాయకులు సురేందర్ మనియార్, గుగులోత్ భీముడు, జాని, సొట్టు వీరభద్రం, తురక అనిల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పిన.. చందాలింగయ్య

కరకగూడెం,ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత పినపాక మాజీ ఎమ్మెల్యే,ఖమ్మం మాజీ జడ్పిచైర్మెన్ చందాలింగయ్య దొర కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు.శనివారం చిరుమళ్ళ గ్రామంలో సమ్మక్క,సారలమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్‌పార్టీ ఆదివాసీలను చిన్నచూపు చూస్తున్నదని న్యాయబద్ధంగా ఆదివాసీలకు చెందాల్సిన ఆదిలా బాద్,మహబూబాబాద్ పార్లమెంటు నియోజక వర్గాల్లో 3 దఫాలు గా వ లస వచ్చినబంజారా సామాజికవర్గానికి కేటాయించడంపై మనస్తా పానికి గురై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. రాజీనామా పత్రం హైదరాబాదు టీపీసీసీ కార్యాలయానికి పంపించినట్లు తెలిపారు..

## ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం

వైరా,మార్చి16,ప్రభాతవార్త:

స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యాసంస్థల చైరనమన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన సభలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో వైరా ప్రాంతంలో డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నామని, నైతిక విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తున్నామని, గత సంవత్సరం ఐసెట్ ఫలితాల్లో సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు చెందిన మంచికంటి ధనుష రాష్ట్రస్థాయి ర్యాంకు(98,98/100) సాధించిందని, అనేక మంది విద్యార్థులు వివిధ యూనివర్శి టీల్లో మంచి ర్యాంకు సాధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. రాబోయే పోటీ పరీక్షల్లో బాగా ప్రిపేర్ అయ్యి ఉన్నత మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా షేక్ గౌసుద్దీన్

కారేపలి, మార్చి 16, ప్రభాతవార్త :



వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా సింగరేణి మండలం కారేపల్లి గ్రామంకు చెందిన మైనార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యుడు ఎస్‌కె గౌసుద్దీన్ నియామకమయ్యారు. కొన్ని సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. వైరాలో శనివారం గౌసుద్దీన్ నియామక పత్రాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ ద్వారా అందుకున్నారు. పార్టీ పరంగా జరిగే కార్యకలాపాలు, ఇతరత్రా అంశాలను నియామకంతో కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు బిఆర్ఎస్ నిరసన



కారేపల్లి,మార్చి 16, ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ వైరా మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు తలపెట్టిన నిరసన, దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో కారేపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని, ఆమెకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, ఈ విషయమై తమ పార్టీ తరుపున అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. వైరా వెళ్ళిన వారిలో తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు, సింగరేణి ఎంపీటీసీ జడల వసంత, మైనార్టీ సెల్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గౌసుద్దీన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కేడర్‌లో చైతన్యాన్ని నింపిన పీపుల్స్ పాదయాత్ర



కారేపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పేరుతో నాటి కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత హోదాలో చేపట్టిన పాదయాత్రకు శనివారంకు ఏడాది పూర్తి అయిందని కాంగ్రెస్ కేడర్‌లో చైతన్యాన్ని నింపిన ఘట్టమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ పేర్కొన్నారు. గతేడాది మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామం నుంచి ఈ పాదయాత్రను చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కెడర్‌ను కదిలించి అసెంబ్లీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా చేపట్టిన పాదయాత్ర 109రోజుల పాటు 1364 కిలో మీటర్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాదయాత్ర మొదటి రోజు నుండి ముగింపు సభలోని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరిక వరకు జరిగిన విషయాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు మేదరి వీరప్రతాప్ టోనీ, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్టీ సెల్ నాయకులు గోపాల్‌నాయక్, మైనార్టీ జిల్లా నాయకులు జానీ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు భీముడు, సీనియర్ నాయకులు షర్షు వీరభద్రం, చాంద్‌పాషా, యువ నాయకుడు తురక అనిల్, పాల్గొన్నారు.

# గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోండి

**సత్తుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** రానున్న వేసవి కాలం దృష్ట్యా నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పై మండలాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్యల తలెత్తకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం నుండి నియోజకవర్గానికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ. 1 కోటి, డిఎంఎఫ్‌టి కింద రూ. 3.92 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, ఇట్టి నిధులకు నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలకు కావాల్సినటువంటి బోర్లు మరియు



మోటార్లు , పైప్ లైన్లు, ఏఏ ప్రాంతాల్లో అవసరమో గుర్తించి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి అధికారులను కోరారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని మండలాల్లో ఏఏ గ్రామాల్లో త్రాగునీటి కోసం ఏఏ పనులు చేశారు. వేసిన బోర్లు ఎన్ని, మోటార్లు ఎన్ని, పైప్ లైన్లు ఎక్కడెక్కడ వేశారు అనే తదితర వివరాలను సంబంధిత అధికారులను ఈ సమీక్షా సమావేశంల ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎండా కాలం దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటికి ప్రజలెవరూ ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. గ్రామాల్లో కొన్ని చోట్ల బోర్లు పడని చోట ఎటువంటి ఇబ్బందులు జరగకుండా వాటిని దమ్ము చేయాలని, నియోజకవర్గంలో ఏఏ గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు ఉన్నాయో అధికారులు గుర్తించి ఆయా గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుండి త్రాగునీటి కోసం కావాల్సిన నిధులు మంజూరు చేయించానని, ఏ గ్రామాల నుండి నాకు త్రాగునీటి కోసం నాకు ఫిర్యాదులు రాకుండా అధికారులు అలర్ట్‌గా ఉంటూ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ టి. స్వరూపా రాణి, సత్తుపల్లి, పెనుబల్లి ఏఈ శ్రీధర్, వేంసూరు ఏఈ విజయలక్ష్మి, తల్లాడ, కల్లూరు ఏఈలు సింధూ, రమేష్ నాయక్, కాంగ్రెస్ ప్రముఖులు డా. మట్టా దయానంద్, చల్లగుండ్ల ర్సింహారావులు ఉన్నారు.

# సత్తుపల్లి రవాణాశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

## సమయానికి విధులకు రాలేదని అధికారులపై ఆగ్రహం

**సత్తుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** సత్తుపల్లి ప్రాంతీయ రవాణాశాఖ అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యాలయానికి నూతనంగా ప్రాంతీయ రవాణా శాఖ అధికారిగా యోగీశ్వర్ జాదవ్ 15 రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించినప్పటికీ ఏజెంట్లు, డీలర్లు, వాహనదారుల నుండి కార్యాలయం తీరుపై ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఉదయం 10. 30 గంటలకు కార్యాలయానికి వచ్చిన ఆమెకు కార్యాలయం సిబ్బంది ఎవరూ రాకపోయేసరికి ఆమె 11. గంటల వరకు వేచి చూశారు. ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడంతో కార్యాలయ సిబ్బంది తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రవాణా శాఖ అధికారి కూడా సమయానికి రానందుకు కార్యాలయం వద్దకు వాహనదారులు రిజిస్ట్రేషన్ల కోసం గంటలు, రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని, ఎమ్మెల్యేకు వచ్చినటువంటి వాహనదారులు వివరించారు. వాహన రిజిస్ట్రేషన్ కోసం గత నాలుగు రోజుల నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని ఓ మహిళా గర్భవతి ఎమ్మెల్యే రాఘమయికి





వివరించారు. కార్యాలయం తీరుపై ఎమ్మెల్యే డా. రాఘమయి జిల్లా రవాణా శాఖ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఇకపై ఫిర్యాదులు రాకుడా చూడాలని సూచించారు. కార్యాల యానికి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ విషయమై ప్రభాత వార్త రవాణా శాఖ అధికారిని వివరణ కోరగా తాను కల్లూరు చెక్ పోస్టు వద్ద విధులలో ఉన్నానని, విషయం తెలుసుకొని నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయికి విషయం తెలియ జేయడం జరిగిందని యోగీశ్వర్ జాదవ్ ప్రభాత వార్తకు తెలిపారు. వాహనదారుల ఫిర్యాదుల విషయం గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లగా, రిజిస్ట్రేషన్ల సమయంలో ఇంజన్ నెంబర్, చా యిస్ నెంబర్‌లు చూసిన అనంతరం రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని ఈ విధానం ఏజెం ట్లకు, వాహనదారులకు మింగుడుపడటంలేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.

**ఎమ్మెల్యేను కలిసిన బ్రేక్ ఇన్స్‌పెక్టర్ :** సత్తుపల్లి బ్రేక్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో సమయానికి సిబ్బంది ఎవరూ విధులకు హాజరు కాలేదని ఎమ్మెల్యే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న బ్రేక్ ఇన్స్‌పెక్టర్ యోగీశ్వర్ జాదవ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ను కలిశారు. తాను కల్లూరు చెక్ పోస్టులో ఉన్నానని ఆమెకు వివరించారు. అనంతరం ఆమె కార్యాలయంలో సిబ్బంది తీరు, మరియు వాహనాల రిజిస్ట్రేషన్ల విషయంలో మీరు విధిస్తున్న ఆంక్షలను సడలించాలని, మీరు విధుల్లో చేరిన అనతికాలం లోనే ప్రతి రోజు ఫిర్యాదులు వస్తున్నాయని, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌కు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ సూచించారు. ఎమ్మెల్యే వెంట బిసి సంక్షేమ సంఘం జిల్లా అ ధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, పార్టీ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, ఎండి.కమల్ పాషా, బత్తుల భరత్, కిలారి వెంకటేశ్వర్‌రావు, రజియా పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు పట్ల బీఆర్ఎస్ శ్రేణులు నిరసన

**సత్తుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్‌స్కామ్ పేరుతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు సత్తుపల్లిలో ఆ పార్టీ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు ఐటి శాఖలను తన సొంత సంస్థల్లా వాడుకుంటూ ఎమ్మెల్సీ కవితపై లిక్కర్ స్కామ్ పేరుతో కేసు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, ఆ పార్టీ నాయకులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్యలు ఆరోపించారు. ఇలాంటి అక్రమ



అరెస్టులు, కేసులు పోరాటాల పటిమ గల పార్టీకి కొత్తేమీ కాదని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు ఓట్ల ద్వారా బుద్ది చెప్పే రోజులు ఆసన్నమయ్యాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎ స్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, అనీల్, రఘు, ప్రవీణ్, కాలినేని వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి

**కల్లూరు, మార్చి 16 ప్రభాతవార్త** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం రాజకీయ కమిటీ మాజీ ఛైర్మన్ పసుమర్తి చందర్‌రావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, కోశాధికారి కొండేల మల్లిఖార్జున్, ఉపాధ్యక్షులు ఆగిరి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరి రేపేకుంట్ల గణేష్ గుప్తా, మహిళా విభాగం కోశాధికారి కల్వ సుజాత తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కవిత అక్రమ అరెస్టు పట్ల బీఆర్ఎస్ నిరసన



**పెనుబల్లి, మార్చి 16, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశానుసారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో మోడి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కవిత అక్రమ అరెస్టు అక్రమంగా చేయడం తగదని, ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛను కోల్పోయే దిశగా ఈడి వ్యవహరిస్తుందని, వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన అక్రమ అరెస్టులను ఖండిస్తూ కవితను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## పరీక్షా సామగ్రి అందజేయడం అభినందనీయం



**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త** పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడం అభినంద నీయం అని మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్ళు, స్కేల్స్ తదితర సామాగ్రిని పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ పరిశ పుల్లయ్య తన సతీమణి సీతారత్నం పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం ముదావహం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యం. స్వరాజ్యలక్ష్మి, మురళి, కృష్ణ, మాదినేని నరసింహారావు, యం. రాజకుమారి, పులి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలతో వ్యాధులు దరిచేరవు



**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త** మండల పరిధిలోని బాలపేట, నర సింహా రావుపేట, వెం కట్రామునితం డా, రంగం బంజర, నారయ్య బంజర, రామనుజవరం, కలకొడిమ తదితర గ్రామాలలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, శిశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడం వలన కొన్ని రకాల వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భాస్కర్, కొత్తా పెద్ద పుల్లయ్య, మేరమ్మ, వసంత కుమారి, భద్రమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్ధం



నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శనివారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. స్దానిక ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను వారు దగ్ధం చేసారు. పిఎం మోడి, ఈడి డౌన్‌డౌన్, ప్రజాకోర్టులో బిజేపి, కాంగ్రెస్‌లకు శిక్ష తప్పదని అంటూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు భూక్య సుధాకర్, ఎస్.కే.హుస్సేన్, పగిడిమర్రి అజయ్, కాటూరి ప్రసాదు, కుండా శ్రీనివాసరావు, పాపినేని వెంకటనారాయణ, బాజా నాగేశ్వరరావు, కొండ కనకప్రసాదు, దాసరి ఉదయ్, లింగం యలమంద, మాదాసు ఆదాం, గడ్డం లక్ష్మయ్య, కూరాకుల ఉపేందర్, చాగంటి మధు, కోదాటి శ్రీను, వెంకటనారాయణ, కమదనపు ప్రవీణ్, ఖాజామోయినుద్దీన్, ప్రసాదు, రామయ్య, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# జర్నలిస్టును పరామర్శించిన బిఆర్ఎస్ నేత ఉన్నం



నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: నేలకొండపల్లి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు, నేలకొండపల్లి మండల నవభూమి పత్రిక రిపోర్టర్ బైరం ప్రసాదరావు కుమార్తె నవ్య (29) శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అనాసాగరం గ్రామంకు వెళ్ళి మృతురాలు నవ్య మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలు తండ్రి బైరం ప్రసాదరావును ఆయన పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగం యలమంద, దాసరి ఉదయ్, పాపినేని వెంకటనారాయణ, నేలకొండపలి ప్రెస్ క్లబ్‌కు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొని నివాళులు అర్పించి, సంతాపం తెలిపారు.

# తప్పని సరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించండి



నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: ప్రతి రైతు తమ సంరక్షణలో ఉన్న పశువులకు తప్పని సరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య వెల్లడించారు. శనివారం రాజేశ్వరపురం గ్రామం నందు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరం విజయవంతమైంది. ఈ పశువైద్య శిభిరంను ఎంపిపి వజ్జ రమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం పశువైద్య సహయ సంచాలకులు, పర్యవేక్షణ అధికారి శ్రీరమణి మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండు పర్యాయాలు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలువేస్తారని ఆమె చెప్పారు. ఈ టీకాలు ఏప్రిల్ 20వ తేదీ వరకు వేస్తారని ఆమె అన్నారు. రాష్ట్రం, దేశం నుంచి గాలికుంటు వ్యాధిని పారద్రోలాలని ఆమె చెప్పారు. ఈ పశువైద్య శిభిరంలో 400 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసారు. వీటిలో 20 తెల్ల పశువులకు ముద్ద చర్మవ్యాధి రాకుండా ఎన్ఎస్‌డి టీకాలు వేసారని మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి తెలిపారు. పశువైద్య శిభిరంను రైతులు సద్వినియోగం చేసుఏకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, రైతులు బాణోత్ గోవింద్, దండా రంగయ్య, దండా సుభాష్, గుగులోత్ శివ, వజ్జ శ్రీనివాసరావు, వెటర్నరీ అసిస్టెంట్ టి.మురళీ, గోపాలమిత్రలు నరేష్, నాగరాజు, పాండురంగయ్య, తాజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# సంఘవిద్రోహా చర్యలకు పాల్పడవద్దు



ముదిగొండ,మార్చి 16, ప్రభాతవార్త : సంఘవిద్రోహా చర్యలకు పాల్పడవద్దని ముదిగొండ ఎస్సై గజ్జెల నరేష్ శనివారం పేర్కొన్నారు. ముదిగొండ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గంధసిరి, కమలాపురం, అయ్యగారిపల్లి గ్రామాల్లో స్దానిక పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర భద్రతా బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజలు, రాజకీయ నాయకులందరూ తమ ఓటుని సక్రమ పద్దతిలో వినియోగించుకోవాలన్నారు. సంఘవిద్రోహా చర్యలకు పాల్పడవద్దని కేసులు వల్ల ఆర్దికంగా కుటుంబాలు చిన్నా, బిన్నమౌతాయన్నారు. గ్రామాల్లో అరాచకాలకు పాల్పడ వద్దన్నారు. గ్రామాలను ప్రశాంత వాతావరణంలో ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తమకు సమాచారం అందజేసి సహకరించాలని ఎస్సై నరేష్ కోరారు.

# విద్యార్దులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు వితరణ



నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: ఆరెగూడెం జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్దులకు రూ.12 వేలు విలువ గల పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్, కంపాస్ సామాగ్రిని శనివారం ఆగ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు చిలకల భూషయ్య వితరణతో పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్దులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామ జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలపతిరావు, ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, గోవిందరావు,

గ్రామ పెద్దలు వడ్డె యుగంధర్, వడ్డే హనుమంతరావు, చంద్రయ్య, రామారావు, రమేష్, వెంకటనారాయణ, వెంకయ్య పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

కామేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని పండితాపురం గ్రామంలో ఈ నెల 19నుండి 22వ,తేదీ వరకు నిర్వహిస్తున్న పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణమహోత్సవ వేడుకల్లో భక్తులు, గ్రామస్తులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కొండాయిగూడెం, కొమ్మినేపల్లి, పండితాపురం గ్రామాల భక్త బృందం పిలుపునిచ్చింది. భక్తమండలి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని కలిసి శనివారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. 19న తోరణాలంకరణ, పెండ్లి కుమారుని చేయుట, 20న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 21న స్వామి వారి ఊరేగింపు, 22న మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోపాల్‌రెడ్డిని కలిసి మహోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేసిన వారిలో భక్త మండలికి చెందిన చల్ల మల్లయ్య, బానోత్ నర్సింహానాయక్, మేకల మల్లిఖార్జున్, మేకపోతుల మహేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాద్,భూక్యా నాగేంద్రబాబు నాయక్ తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఫిష్ వెంకట్



కామేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: కామేపల్లికి చెందిన ప్రముఖ పెయింటర్ మోసం ఐలయ్య కుమారుడు రామకృష్ణ వివాహానికి పెళ్ళికూతురు బంధువు, సినీ పరిశ్రమకు చెందిన విలన్ పాత్రలో నటించిన కొత్తగూడెం వాస్తవ్యులు ఫిష్ వెంకట్ శనివారం హాజరైయ్యారు.కామేపల్లికి విచ్చసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఫిష్ వెంకట్‌ను చూసేందుకు యువతతో పాటు గ్రామ్తులు, పలువురు అభిమానులు ఆసక్తిని కనబరిచారు.ఈ కార్యక్రమంలో యువజనులు మోసం యుగంధర్,గంట సంపత్,నాగుబండి హనుమంతరావుతదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన దయాకర్‌రెడ్డి, మల్లిబాబు యాదవ్



కామేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త : పండితాపురం గ్రామానికి చెందిన ఈ పంచాయితీ ఆపరేటర్ నీరుడు నరేష్ ఉమా దంపతుల 2వ కుమారుడు అన్నప్రాసన్న వేడుకలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జీ తంబూరి దయాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో జీవీఎస్ లు శనివారం హాజరై ఆశీర్వదించారు.అదే విధంగా బానోత్ నర్సింహానాయక్, మూడు కృష్ణప్రసాద్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయితీ సెక్రటరీలు, మేకల మల్లిఖార్జున్, మేకల మహేష్, బి.శేఖర్, బండి ఉపేందర్, గుండ్ల సుధాకర్, చిరంజీవి, మంద రవి, సురేష్, ఏడి ఈ రమేష్, గ్రామస్తులు పా ల్గొన్నారు.

# నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం

కామేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్టు చేశారని, దీని వెనకాల ప్రధాని నరేంద్రమోడీ హస్తం ఉందని నాయకులు ఆరోపించారు. దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు అంతోటి అచ్చుయ్య, మూడు కృష్ణప్రసాద్ నాయక్, అజ్మీరా రాందాస్ నాయక్, బట్టు శంకర్ నాయక్, జర్పుల భగవాన్, మేదర శ్రీనివాస్, కన్నమాల రాంబాబు, ఉదయ్, భూక్యా హేమ్లా, మంచాల వెంకన్న, ముప్పల రాము, చిప్పలపల్లి పుల్లయ్య, అజ్మీర కుమార్, రామకృష్ణ, కురం సుధాకర్, బియ్యని వినయ్, కల్తీ పాపారావు, ప్రసాద్,గండమాల చందర్‌రావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రతీ హామీని నిలబెట్టుకుంది




**-పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించండి**

**-రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:**
చెప్పిన ప్రతి మాట, ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పార్టీ శ్రేణులు అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చెన్నారం గ్రామంలో రూ. 20కోట్ల వ్యయంతో చేపట్టనున్న చెన్నారం–రాజేశ్వరపురం, చెన్నారం– పాలారం–జక్కేపల్లి ఆర్అండ్‌బి రోడ్ల విస్తరణ, పటిష్ట పరుచు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి శంఖుస్థాపన చేసారు. అనంతరం, పలువు రు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. అలాగే, చెరువుమాధారం గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో నిర్మించనున్న నాలుగు అంతర్గత సిసిరోడ్డుల పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాల యంను ఆయన ప్రారంభించారు. పైనంపల్లిలో ఒక వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాక, చెరువుమాధారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్స వాలను పురస్కరించుకుని అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజులలో ఐదు గ్యారెంటీలను అమలు చేసామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసాక మరొక హామీని కూడా నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్–1 బొడ్డు బొందయ్య, చెన్నారం పిఏసిఎస్ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు, చెరువుమాధారం ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, చెన్నార ం ఎంపిటిసి మెంబర్ బట్టపోతుల నాగమణి, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, వజ్జ శ్రీనివాసరావు, వంగవీటి నాగేశ్వరరావు, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, చింతనిప్పు సైదులు, యెనికె జానకిరామయ్య, మంకెన వెంకటేశ్వరరావు, మస్తాన్, మామిడి వెంకన్న, కనమర్లపూడి రాము, జెర్రిపోతుల అంజని, బచ్చలకూర నాగరాజు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఆరెకట్ల గురవయ్య, కట్టెకోల సుధాకర్, బట్టపోతుల కిరణ్, కళ్ళెం కృష్ణారెడ్డి తుమ్మ ధనమూర్తి, శ్రీను, సుభాన్‌మియా, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**- జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3,36,784 కేసుల పరిష్కారం**

**కొత్తగూడెం లీగల్, మార్చి 16 – ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరబాద్, చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3,36,784 కేసులు పరిష్కారం లభించింది. బాధితులకు రూ.4.75 కోట్ల పరిహారాన్ని చెల్లించినట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భానుమతి అన్నారు. ఇందులో కుటుంబ ఘర్షణ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎస్‌టీసీ, ప్రీ లిటిగేషన్ కేసులు, ఎక్సైజ్ కేసులు, సీసీ ఐపీసీ కేసులు, క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అదే విధంగా జాతీయ లోక్ అదాలత్‌తో 18 సివిల్ కేసులు, 3746 క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చలాన్ కేసులు, 3,33,002, ప్రీ లిటిగేషన్ కేసులలో బ్యాంకు 4, మనీ, మ్యాట్రిమోనియల్ కేసులు 12 పరిష్కారం అయ్యాయని అన్నారు. వివిధ న్యాయస్థానాల్లో 10 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో మోటారు వాహన ప్రమాదంలో రూ.77.80 లక్షల నష్టపరిహారం చెల్లించవేలా ఇన్సూరెన్స్ కంపెనీలకు లోక్ అదాలత్ ఆదేశాలిచ్చింది. జిల్లాలోని పలు కోర్టుల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా 3,36,784 కేసులను పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయిశ్రీ, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివనాయక్, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్‌రావు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రావిలాల రామారావు, లక్కినేని సత్యనారాయణ, జీవీకే మనోహర్‌రావు, కాసాని రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.



## నేటి తరం పిల్లల్లో విషయ సంగ్రహాక శక్తి ఎక్కువ

**-ప్రముఖ నవల రచయిత యండమూరి వీరేంద్రనాథ్**

**అట్టహాసంగా సర్వజ్ఞా పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు**

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి16, ప్రభాతవార్త:-**
నేటి తరం పిల్లల్లో విషయ సంగ్రహాక శక్తి ఎక్కువగా ఉందని వారి భవిష్యత్తు తల్లిద ండ్రులపైనే ఆధారపడి ఉందని ప్రముఖ నవల రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. విడిఓస్‌కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు మామిళ్లగూడెం వివిసి ఫంక్షన్‌హాల్‌లో శనివారం అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు విచ్చేసిన యండమూరి వీరేంద్రనాథ్ ట్రైనీ ఐపిఎస్ అధికారి టి.మౌనిక సర్వజ్ఞ పాఠశాలల చైర్మన్ ఆర్.వి.నాగేంద్రకుమార్, డైరెక్టర్ నీలిమలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విలువైన సమయాన్ని తమ పిల్లలకు కొంత కేటాయించాలని వారితో ప్రేమగా ఉండాలని సూచించారు.చదువుతో పాటు లైఫ్ స్కిల్ ఇస్తున్న పాఠశాల ఏదైనా ఉందంటే అది కేవలం సర్వజ్ఞ పాఠశాలే అని అన్నారు.ఈ సందర్భంగా క్రైమ్ ఐపిఎస్ అధికారిని టి.మౌనిక మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఫ్రెండ్స్‌లా ఉండాలని ప్రతిక్షణం పిల్లలను మానిటరింగ్ చేయాలని సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ వేడుకల్లో ఆద్యాంతం ఉల్లాస భరితంగా విద్యార్థుల కేరింతలతో ఆటపాటలతో సభాప్రాంగణం మారుమ్రోగిపోయింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 16 – ప్రభాతవార్త:**
భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతీ ఒకరకరూ తమవంతు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహనకు సంబంధించిన షెడ్యూల్ విడుదాల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల స్క్రూటీ, ఏప్రిల్ 29న నామినేషన్ల ఉప సంహరణ ఉంటుందని అన్నారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 9,84,906 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 4,78,685 మంది, మహిళలు 5,06,165 మంది, ట్రాన్స్ జెండర్లు 56 మంది ఉన్నారన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ 1096 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటరుకు రెండు కిలో మీటర్ల రేడియేస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైన మేర బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని, ఎన్నికల కమీషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి జిల్లాలో ఎన్నికల



ప్రవరనతన నియమావళి వర్తిస్తుందని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చీలు, ప్రార్ధనా స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసీసీ, సర్వేలైన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ కేంద్రాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరుగుతుందన్నారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటల పాటు గట్టి నిఘా ఉంచామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతీ రోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, అడిషనల్ డీఆర్‌డీవో రవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ తిరుమలచారి, ఎలక్షన్ సూపరింటెండెంట్‌దారా ప్రసాద్, ఎన్ఐసీ సుశీల్, ఎలక్షన్ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలి

**-అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ గౌతమ్**

**ఖమ్మం, మార్చి16, ప్రభాతవార్త:-**



ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి,కనీస మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివోలు,ఎంపివోలు,ఏపీఎంలతో మహిళాశక్తి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు ప్రతి పాఠశాలలో రెండు,మూడు సంఘాలను ఉంటే పాఠశాలకు సమీపంలోని సంఘానికి తొలుత అవకాశం ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత రెండేళ్లకు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లును సభ్యులుగా ఎంపిక చేయాలని ఆయన అన్నారు.కమిటీ పేరిట బ్యాంక్ ఖాతా తెరవాలని ఆయన సూచించారు.పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన వసతులు ఏంకావాలో నివేదికను రూపొందించుకొని వాటిని సమకూర్చుకోవాలన్నారు.తరగతి గదిలో సరిపోను వెలుతురు వుండేలా ఎల్ఇడి లైట్లు, మంచి గాలి వచ్చే విధంగా కంపెనీ ఫ్యాన్లు అమర్చాలన్నారు. వేసవి సెలవులు తర్వాత విద్యార్థులు మళ్లీ తిరిగి స్కూల్‌కు వచ్చే సమయానికి మొత్తం మార్పు రావాలన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య,జిల్లా పరిషత్ సిఈఓ వినోద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భారీ విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి శనివారం భారీ విరాళం చేకూరింది. హైద్రాబాద్‌లోని సనత్‌నగర్‌కు చెందిన శ్రీమన్నారాయణ, నాంచారమ్మ దంపతులు రూ. 2లక్షల విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## కామ్రేడ్ కే.ఎల్.నరసింహారావుకు సీపీయం ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన అమరజీవి కామ్రేడ్ కే.ఎల్.నరసింహారావు 13వ వర్ధంతి సభను సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన స్థానిక కామ్రేడ్ చంద్రరావు భవన్ నందు జరిగింది. కామ్రేడ్ కే.ఎల్.చిత్రపటానికి సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కామ్రేడ్ కే.ఎల్.నరసింహారావు స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, మురళీ కృష్ణ, పాల్గొన్నారు.

## అమల్లోకి ఎన్నికల కోడ్ ...

### -వివిధ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్‌లు తొలగింపు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీతో పాటు, ఇతర పార్టీల ఫ్లెక్సీలను మండల ప్రజా పరిషత్ అధికారి జమలారెడ్డి, అన్ని పంచాయతీల పరిధిలో ఫ్లెక్సీలను శనివారం సాయంత్రం తొలగించాలని కార్యదర్శులను ఆదేశించారు. అలాగే పలు పార్టీలకు చెందిన నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలో పంచాయతీ ఈవో సమ్మయ్య, ప్రధాన కూడలిలో ఉనన పలు పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఎంపీడీవో జములారెడ్డి, కార్యదర్శి బాలయ్య, తమ సిబ్బందితో తొలగించారు. సారపాకలో ఈవో మహేష్ తమ సిబ్బందిచే పలు పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించారు. సంబంధిత పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. వారు ఫ్లెక్సీలను భద్రపరకోవాలని సూచించారు.



## శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలంలో శ్రీవేంకటేశ్వర కాలనీ 4వ లైన్‌లో గల శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవెంకేటశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి, అమ్మవారికి ఉదయాన్నే సుప్రభాత సేవ నిర్వహించి ప్రత్యేక పూలతో, తులసీ మాలతో అలంకరించారు. శనివారం ఉదయం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఆరుట్ల నారాయణాచార్యులు అష్టోత్తర శతనామాలతో స్వామి వారికి అర్చన చేశారు. భక్తులు గోత్ర నామాలతో పూజలు చేయించుకుని తరించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ప్రాథమికోన్నత పాఠశాల సోంపల్లి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా తోకల అనితను ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాల వరకు ఉంటుందని ,పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య పనులు, విద్యుత్ మరమ్మత్తులు, త్రాగునీటి సౌకర్యాలు, మధ్యాహ్నం భోజన పథకం అమలు, యూనిఫాం కుట్టించడం, విద్యార్థుల హాజరు శాతం పెంచుట మొదలైన పనులన ఈ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయని, ఈ కమిటీకి కన్వీనర్‌గా పాఠశాల హెడ్మాస్టర్ మోహన్ వ్యవహరిస్తారని తెలియజేశారు. ఈ ఎన్నికల ప్రక్రియకు ముఖ్య అతిథులుగా పండుగ రాములు, గాదె నర్సిరెడ్డి, భాగి వెంకట్రావు నస్కెరి లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, రవి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వినీల్ నియామకం

### -నియామకపత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నర్సాపురం గ్రామానికి చెందిన వీ ర వ రా చి నే ని వినీల్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియామకపత్రాన్ని శనివారం భద్రాచలంలో జరిగిన ఒక కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకపత్రం అందుకున్న వినీల్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపాడు. తనకు ఈ పదవి అప్పగించిన ఉమ్మడి జిల్లా మంత్రులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, పలువురు కాంగ్రెస్ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చింతిర్యాల రవికుమార్, తోటమళ్ళ సుధాకర్, బత్తుల శోభన్‌బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పోషణపక్షం సందర్భంగా దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మారాయిగూడెం సెక్టార్‌లోని కొత్తపల్లిలో ఉన్న జీపీదుగుట్ట అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. సహజంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చి పౌష్టికాహారాన్ని ఇస్తాయని, గర్భిణీలు పౌషకాహారాన్ని తీసుకుంటే తద్వారా ఆరోగ్యంతో పిల్లలను సమాజానికి అందించే అవకాశం ఉంటుందని సూపర్‌వైజర్ ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పోషణ ర్యాలీ నిర్వహించి పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీ, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజా నాయకుడు కామ్రేడ్ యాసా అనంతరామయ్య

కొణిజర్ల,మార్చి16,ప్రభాతవార్త:

మండల పరిధిలో గల తనికెళ్ల గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ వ్యవస్థాపకులు, సీనియర్ నాయకులు కామ్రేడ్ యాసా అనంతరామయ్య 7వ వ్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వర్ధంతి సభ శనివారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, పార్టీ సీనియర్ నాయకులు కొపునపల కృష్ణయ్య హాజరై అనంతరామయ్య స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి సభ్యులు భూక్యా వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనంతరామయ్య గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, గ్రామంలో అనేక రహదారులు నిర్మించారని, అనేక కాలనీలు నిర్మించారని, దళితులకు హిందూ గుడిలోకి ప్రవేశం కల్పించారని, అలాంటి మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, అనంతరామయ్య బ్రతికినంత కాలం నిస్వార్థంగా నిజాయితీగా పేద ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఇప్పటి రాజకీయాల్లో బంధుప్రీతి మతోన్మాదం అవినీతి ఎక్కువ అయ్యాయని, ఆనాటి రాజకీయాలకు ఈనాటి రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉందని, ఆనాటి రాజకీయాలు నిస్వార్థంగా ఉండేవని, ఈనాటి రాజకీయాలు స్వార్థంగా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్టసభల్లో కమ్యూనిస్టులు అవసరం ఎంతైనా ఉంది. కావున ప్రజలు దీనిని గమనించి రానున్న ఎన్నికల్లో డబ్బు రాజకీయాలను ఓడించి నిస్వార్థంగా పనిచేసే కమ్యూనిస్టులని, లౌకికవాద శక్తులను గెలిపించుకోవడమే మనం అనంతరామయ్యకి అర్పించే నిజమైన నివాళులని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ నాయకులు పివి.రావు, పార్టీ సీనియర్ నాయకులు చల్లా నారాయణ, చింతనిప్పు సూరయ్య, సిపిఐ నాయకులు చల్లా నారాయణ, చింతనిప్పు సూరయ్య, సిపిఐ నాయకులు పాపిట్ల యేసు, యాస వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు వేముల సాంబశివరావు, ఆరో వార్డు మెంబర్ అనంతరామయ్య, కోడలు లక్ష్మీ, కొడుకు యాస తిలక్, జిల్లా నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

